

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





శనివారం 22 ఫిబ్రవరి 2025 పేజీలు 9


### ఛలో ఢిల్లీ బీసీల మేధో మదన సదస్సుకు

# సిద్ధంగా ఉండాలి

- మార్చి 12, 13 తేదీల్లో ఛలో ఢిల్లీ
- బీసీలకు రాజ్యాంగ బద్ధమైన హక్కులు కల్పించాలి
- బీసీల వికాసమే భారత వికాసం
- అభివృద్ధిలో బీసీలను భాగస్వామ్యం చేయాలి
- సమస్యలను ప్రధాని దృష్టికి తీసుకువెళ్తాం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలని కోరుతూ, సమస్యలపై వచ్చేనెల 12, 13 తేదీలలో ఢిల్లీలో జరిగే బీసీల మేధో మదన సదస్సుకు రెండు తెలుగు రాష్ట్రాల బీసీలు తరలిరావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం, దక్షిణాది రాష్ట్రాల ఓబిసి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. బీసీల వికాసమే భారత వికాసమని అన్నారు. బీసీల సమస్యపై దేశవ్యాప్తంగా మేధావులతో చర్చించాలని చెప్పారు. ఈ సదస్సులో జరిగే తీర్మానాలు, సలహాలతో కూడిన డ్రాఫ్టు కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తామని అన్నారు. దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50% స్థానాలను బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్లను అమలు పరచాలని ఆయన కోరారు. బీసీ వర్గానికి చెందిన ప్రధాన మోడీకి దేశమే ఇల్లు, కుటుంబమని కొని యాడారు. అభివృద్ధిలో బీసీలను భాగస్వామ్యులను చేయాలని తెలి పారు. దేశంలోని ప్రతి పార్టీ బీసీ వాదంతోనే ఎన్నికల్లో

మిగతా 2లో

### కొండాపూర్‌లో నాలా విస్తరణ పనులకు

# శంకుస్థాపన

**పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ**



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : అభివృ౭ద్ధి,సంక్షేమం అగకూడదనే ఉదేశ్యం తో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని గఫ్ఫూర్ నగర్ కాలనీలోని జంక్షన్ నుండి దుర్గం చెరువు వరకు రూ.11 కోట్ల 55 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే ( బాక్స్ డ్రైన్ ) వరద నీటి కాలువ నిర్మాణం పనులకు శుక్రవారం కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలాన్ని దృ౭ష్టిలో పెట్టుకొని నాలాల విస్తరణ పనులను వేగవంతం చేయాలని, నాల విస్తరణ పై ప్రణాళికలు రూపొందించి యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులను ఆదేశించారు. అభివృ౭ద్ధి,సంక్షేమం అగకూడదనే ఉదేశ్యం తో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని,అభివృ౭ద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకుండా పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చేస్తున్నామని చెప్పారు. నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో రాజీ పడకూడదని పనులలో వేగం పెంచాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ డి పి అధికారులు,డీఈ రాజు, ఏఈ నిఖిల్,మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజు, సీనియర్ నాయకులు ఉట్ల కృ౭ష్ణ, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, తిరుపతి, శ్రావణ్ యాదవ్, ఉట్ల దశరథ్, రజినీకాంత్,శ్రీనివాస్, కావూరి అనిల్ , నరేష్, వినయ్ స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### గౌతంనగర్, మల్కాజిగిరిలో

# నీటి సమస్యలు పరిష్కరించాలి

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్, మల్కాజిగిరి డివిజన్ లలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారానికి సత్వరమే తగు మ చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. శుక్రవారం బీఆర్ఎస్ కార్పొరేటర్ లు , మాజీ కార్పొరేటర్ లు, నాయకులు తమ డివిజన్ లలో నెలకొన్న నీటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. దీనికి వెంటనే స్పందించిన ఆయన, తన కార్యాలయంలో జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అసలే రాబోయేది వేసవి కాలం, ఇప్పుడే రోజు రోజుకు ఎండలు పెరుగుతున్నాయి...నీటి కొరత ఏర్పడుతుం దని, ఇకనైనా

మిగతా 2లో



### బిఆర్ఎస్ హత్యా రాజకీయాలు

# పెంచి పోషించింది

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ**



అమీర్ పేట,మేజర్ న్యూస్:బిఆర్ఎస్ పదేండ్ల పాలనలో హత్యా రాజకీయాలు పెంచి పోషించిం దని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ అన్నారు. కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టులో అవినీతిపై పిటిషన్ వేసిన రాజలింగ మూర్తి హత్యపై ఆమె స్పందించారు. ఈవిషయమై శుక్ర వారం మాట్లాడుతూ రాజలింగమూర్తి కాళేశ్వరం అవినీతిపై కేసు వేసినందుకే హత్యకు గురయ్యాడని అనుమానాన్ని వ్యక్తం చేశారు. మాజీ సీఎం కేసీఆర్,మాజీ ఇరిగేషన్ శాఖ మంత్రి హరీశ్ రావు,మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డిలపై బాధిత కుటుంబ సభ్యులు ఆరోపణలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా మూర్తిని చాలా ఇబ్బందులకు గురి చేసినట్లు బాధిత కుటు ంబ సభ్యులు పేర్కొంటున్నారన్నారు. పదేండ్లలో తమను ప్రశ్నించిన వారిని,

మిగతా 2లో

# గ్లోబల్ హెల్త్‌కేర్ లీడర్లను ఏకతాటి పైకి తీసుకువస్తోన్న బయో ఆసియా- 2025



హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఆసియాలో అగ్రగామి లైఫ్ సైన్సెస్, హెల్త్ టెక్ ఫోరమ్ అయిన బయో ఆసియా, లైఫ్ సైన్సెస్ రంగంలో భారతదేశాన్ని తిరుగులేని నాయకుడిగా మార్చడానికి నాయకులు, ఎంఎస్ఎంఈలు స్టార్టప్లను ప్రేరేపించడానికి స్ఫూర్తి దాయకమైన స్పీకర్లు, పరిశ్రమ ప్రముఖులను తీసుకురావటానికి సిద్ధమైంది. అద్భుతమైన స్పీకర్ల శ్రేణితో, బయో ఆసియా 2025 లైఫ్ సైన్సెస్ రంగంలో వేగవంతమైన పరివర్తనను నడిపించే 'మార్పు యొక్క ఉత్ప్రేరకంగా వ్యవహరించడానికి సిద్ధంగా ఉంది.తెలంగాణ సీఎం ఎ రేవంత్ రెడ్డి, క్వీన్స్లాండ్ గవర్నర్ డాక్టర్ జెన్నెట్ యంగ్, జి 20 షెర్పా అమితాబ్ కాంత్, కేంద్ర ప్రభుత్వ పరిశ్రమ,సరఫరా శాఖ మంత్రి పియూష్ గోయల్ ప్రసంగాలతో కూడిన శక్తివంతమైన ఎజెండాతో రానుంది. వీరితో పాటుగా బయో ఆసియా 2025లో భారతదేశంతో పాటు,ప్రపంచ పరిశ్రమల నాయకులు కూడా స్ఫూర్తిదాయకంగా ప్రసంగించ నున్నారు.ప్రముఖ ప్రపంచ సంస్థల నుండి ప్రముఖ పరిశ్రమల నాయకులు రాబర్ట్ ఎ. బ్రాడ్వే (ఛైర్మన్,సీఈఓ, ఆమ్జెన్), ప్రొఫెసర్ పాట్రిక్ టాన్, (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జీనోమ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సింగపూర్),డాక్టర్ కెన్ వాషింగ్టన్(సిటీఓ , మెడ్ట్రానిక్),డాక్టర్ బోరిస్ స్టోఫెల్ (మేనేజింగ్ డైరెక్టర్, మిల్టెని బయోటెక్) తో పాటుగా ఇతర ప్రపంచ ఆరోగ్య సంరక్షణ సంస్థల నాయకులు ఫిబ్రవరి 25, 26 తేదీల్లో జరగనున్న 8 సెషన్లలో పాల్గొంటారు. 25న జరగనున్న సీఈఓ కాన్క్లేవ్లో ప్రముఖ వక్తలు ఇస్రో మాజీ చైర్మన్ డాక్టర్ ఎస్. సోమనాథ్, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ చైర్మన్ సతీష్ రెడ్డి, భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ఎల్లా, లారస్ ల్యాబ్స్ వ్యవస్థాపకుడు సీఈఓ డాక్టర్ సత్యనారాయణ చావా, నోవార్టిస్లో అప్మా ప్రాంతం చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ సీజర్ కాన్సెప్షన్ లిల్లీ ఇండియా అధ్యక్షుడు జనరల్ మేనేజర్ విన్సెలో టక్కర్ లు, భారతీయ విదేశీ మార్కెట్లలో లైఫ్ సైన్సెస్కు ఉన్న కీలక అవకాశాలు , సవాళ్లను అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ఆవిష్కరణలతో ప్రపంచ లైఫ్ సైన్సెస్ రంగాన్ని నడిపించడానికి భారతదేశం స్వీకరించగల వైవిధ్యమైన పాత్రను చర్చిస్తారు. లైఫ్ సైన్సెస్ హెల్త్కేర్ పరిశ్రమకు ఒక మైలురాయిగా బయో ఆసియా 2025 ఉండ నుంది. ప్రపంచ ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలకు కేంద్రంగా,తెలంగాణ వైద్య పరిశోధన, బయోటెక్నాలజీ ఫార్మాస్యూటికల్ శ్రేష్టత ను నడిపించడంలో కీలక పాత్ర పోషించింది. గ్లోబల్ లైఫ్ సైన్సెస్ పెట్టుబడులకు రాష్ట్రాన్ని కీలక గమ్యస్థానంగా ఉంచుతూ పరిశ్రమ వృద్ధి, సహకారం అత్యాధునిక పరిశోధనలను ప్రోత్సహించడంలో తెలంగాణ నాయకత్వాన్ని ప్రదర్శించే సంప్రదాయాన్ని బయోఆసియా కొనసాగిస్తుంది. తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు బయో ఆసియా 2025కి హాజరు కాబోయే విశిష్ట అతిథుల గురించి వివరిస్తూ,బయోఆసియా 2025 ఆసియాలోని ప్రముఖ లైఫ్ సైన్సెస్ హెల్త్కేర్ ఫోరమ్ యొక్క 22వ ఎడిషన్ గా నిలువనుంది అన్నారు. ఏఐ -ఆధారిత ఆరోగ్య సంరక్షణ పరివర్తన, లైఫ్ సైన్సెస్లో ఆవిష్కరణలు, డేటా ఇంటర్ ఆపరేబిలిటీ, క్లినికల్ ట్రయల్స్లో భారతదేశం యొక్క సామర్థ్యాన్ని చర్చించడానికి ప్రపంచ నాయకులను ఒకచోట చేర్చనుంది. ఈ సంవత్సరం కార్యక్రమం యొక్క విస్తృతి ఏఐ లైఫ్ సైన్సెస్పై ప్రధానంగా దృష్టి సారించి వస్తోన్న అసాధారణమైన స్పీకర్ లైనప్తో చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఇది చరిత్రలో అతిపెద్ద అత్యంత ప్రభావవంతమైన బయో ఆసియా అవుతుంది,రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల, వాణిజ్యం, సమాచార సాంకేతిక విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ మాట్లాడుతూ, బయోఆసియా 2025లో వక్తల విభిన్న శ్రేణి, విజ్ఞాన మార్పిడి మరియు భవిష్యత్తును రూపొందించే చర్చలకు ఒక ప్రధాన వేదికగా దీనిని మరింతగా స్థిరపరుస్తుంది. డెలాయిట్, బీసీజీ, ఈవై-పార్థెనాన్ హెల్త్ఆర్క్ వంటి సంస్థలు మా పరిశ్రమ భాగస్వాములు, స్పాన్సర్లతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి బయో ఆసియా తో భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి, ఆరోగ్య సంరక్షణ, జీవ శాస్త్రాల భవిష్యత్తుపై అర్థవంతమైన సంభాషణలను నడపనున్నాయి. స్టార్టప్ల నుండి అత్యధిక భాగస్వామ్యాన్ని చూడటం నాకు సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమం పట్ల ఆసక్తి నిజంగా అసాధారణంగా ఉందని అన్నారు. బయోఆసియా సిఇఒ తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్ మాట్లాడుతూ, జీవ శాస్త్రాలు సాంకేతిక పరిజ్ఞానం యొక్క కలయికకు నాయకత్వం వహించడానికి భారతదేశానికి అపారమైన సామర్థ్యం ఉంది. ఈ పరివర్తనలో తెలంగాణ ఇప్పటికే ముందంజలో ఉంది. బయో ఆసియా 2025 ఒక ల్యాండ్మార్క్ ఎడిషన్గా ఉండబోతోంది, ఆమ్జెన్ సిఇఒ, ఎంఎస్డి సిఇఒ వంటి అనేక మంది ప్రపంచ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అంతరిక్ష శాస్త్రాలు ఇంజనీరింగ్లో నైపుణ్యం కలిగిన డాక్టర్ ఎస్. సోమనాథ్ వంటి ఆలోచనాపరులను స్వాగతించ డానికి మేము ప్రత్యేకంగా సంతోషిస్తున్నాము, ఆయన జీవ శాస్త్రాలలో అత్యంత ముఖ్యమైన సవాళ్లను పరిష్కరించడానికి కొత్త దృక్పథాన్ని తీసుకువస్తారు. కొత్త విధానాలను ప్రేరేపిస్తారు. అధిక-ప్రభావ సెషన్లు, ప్యానెల్ చర్చలు నెట్వర్కింగ్ అవకాశాలు ఉంటాయి, ప్రపంచ ఆరోగ్య సంరక్షణ సవాళ్లకు పరిష్కారాలను అన్వేషించడానికి ఆలోచనా పరులు, విధాన నిర్ణేతలు ఆవిష్కర్తలను ఏకం చేయనుంది. ఈ కార్యక్రమం ఏఐ -ఆధారిత ఆరోగ్య సంరక్షణ, క్లినికల్ పరిశోధన వ్యక్తిగతీకరించిన వైద్యంలో అత్యాధునిక పురోగతిని కూడా వెల్లడిస్తుంది.ప్రపంచ ఆరోగ్య సంరక్షణ బయోటెక్నాలజీలో భారతదేశం కీలక పాత్ర పోషిస్తుండటంతో, బయో ఆసియా 2025 సహకారాలు, విజ్ఞాన మార్పిడి పెట్టుబడి అవకాశాల కోసం అసమానమైన వేదికను అందిస్తుంది. ఈ కార్యక్రమం లైఫ్ సైన్సెస్ ఆవిష్కరణలకు కేంద్రంగా హైదరాబాద్ స్థానాన్ని బలోపేతం చేస్తూ, ప్రపంచ ఆరోగ్య సంరక్షణ పర్యావరణ వ్యవస్థకు దాని సహకారాన్ని బలోపేతం చేస్తుంది.

## ఛలో ఢిల్లీ బీసీల మేధో మదన సదస్సుకు సిద్ధంగా ఉండాలి

**మొదటి పేజి తరువాయి :**పోటీ చేసి గెలుస్తున్నాయని గుర్తు చేశారు. బీసీలు ఐక్యతతో పోరాడితే హక్కులు సాధించుకోవచ్చు అని పిలుపునిచ్చారు. ఆత్మగౌరవ పోరాటాలు నడపాలని కోరారు. ఢిల్లీ ఏపీ భవనంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో జరిగే బీసీల మేధో మదన సదస్సుకు అందరూ హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పలువురు బీసీ నేతలకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఏపీ రాష్ట్ర అధ్యక్షులు మారేష్ మాట్లాడుతూ.. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు హాజరవుతున్నట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలు, దక్షిణాది రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున 100కు పైగా కుల సంఘాలు ,విద్యార్థి, మహిళా , ఉద్యోగ సంఘాలు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. చివరగా చలో ఢిల్లీ పోస్టర్ ను ఆర్ కృష్ణయ్య తో కలిసి బీసీ సంఘాల నేతలు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో దక్షిణాది రాష్ట్రాల ఓబిసి సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాస్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు సాగర్, రాజేందర్, పితాను ప్రసాద్, నడిపిన శ్రీనివాస్ రావు ,నీలం వెంకటేష్, రాజశేఖర్, అనంతయ్య, చెల్ల వరుణ్, లక్ష్మణరావు, శశి భార్గవి తదితరులు పాల్గొన్నారు

## గౌతంనగర్, మల్కాజిగిరిలో నీటి సమస్యలు పరిష్కరించాలి

**మొదటి పేజి తరువాయి :**

ఈ సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రధానంగా గౌతంనగర్, మల్కాజిగిరి డివిజన్ లలో పలు కాలనీలలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందన్నారు. వాడుక నీటి సమస్య పరిష్కారానికి, పాడైపోయిన బోర్ లను వెంటనే మరమ్మతు చేయిం చాలని ఎమ్మెల్యే, అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ సునీల్,డిజిఎం ఆశ్రిత, మేనేజర్ నవీన్, గౌతంనగర్ కార్పొరే టర్ సునీత రాముయాదవ్, మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ ల మాజీ కార్పొరేటర్లు ఎన్. జగదీష్ గౌడ్, ఆకుల నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ హత్యా రాజకీయాలు పెంచి పోషించింది

**మొదటి పేజి తరువాయి :**ఎదిరించిన వారిని మట్టుబెట్టడమే పనిగా పెట్టుకున్న బిఆర్ఎస్ ఇప్పుడు అదే పంథాను కొనసాగిస్తుందా అని ప్రజలే ఆలోచించాలన్నారు.హత్యా రాజకీయాలకు కాంగ్రెస్ వ్యతిరేకమని స్పష్టం చేశారు. రాజలింగమూర్తి హత్య కేసులో గత ప్రభుత్వ పెద్దల ప్రమేయంపై కూడా దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు.కోర్టు కేసులో ఉండగానే పిటిషనర్ హత్యకు గురికావడం అనుమానాలను మరింత బలపరుస్తోందని తెలిపారు.జ్యుడిషియల్ దర్యాప్తును వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ఎస్‌బిఐ ఏటియం సెంటర్‌ను విధ్వంసం చేసిన నిందితుడిని అరెస్టు చేసిన మొఘల్‌పురా పోలీసులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఎస్.బి.ఐ. ఏటిఎం మిషన్ను విధ్వంసం చేసిన ఓ నిందితుడిని మొఘల్పురా పోలీసులు అరెస్టు చేశారు. శాలిబండ బ్రాంచ్ బ్యాంకు మేనేజర్ మహ్మద్ రఫీ ఇచ్చిన ఫిర్యాను నమోదు చేసుకుని మొఘల్పురా పోలీసులు రంగంలోకి దిగి, సి.సి.కెమెరాల ఫుటేజీలను నిశితంగా పరిశీలించి,నిందితుడి ఆచూకిని తీసుకున్నారు. ఏటిఎంను ధ్వంసం చేసిన అలియాబాద్లోని సాయిబాబా దేవాలయం ప్రాంతంలో నివసించే హెచ్. రాంరావు (24),ఆన్లైన్లో గేమ్లు ఆడి అప్పుల్లో మునిగిపోయాడు. ఈ అప్పులను తీర్చేందుకు ఏకంటా ఏ.టి.ఎం.లోనున్న డబ్బులను తస్కరించి, అప్పులన్ని తీర్చవచ్చంటూ ఓ పథకాన్ని రచించాడు. ఆ పథకం ప్రకారమే ఈనెల 14-15 తేదిల అర్థరాత్రి వేళలో శాలిబండలోగల ఎస్.బి.ఐ. ఏ.టి.ఎం.లోకి చొరబడి, సగంమేరకు షట్టర్ను కిందికి దించి, ఏ.టి.ఎం.ను ధ్వంసం చేసిన, డబ్బులు మాత్రం అతని చేతికి చిక్కలేదు. అయినప్పటికి, నిందితుడు బలవంతంగా రాయితో ఏటిఎం లాక్ను పగులగొట్టి,డబ్బులను దొంగిలించేందుకు ఎంత ప్రయత్నించిన ఫలితం దక్కలేదు. మొత్తానికి బ్యాంకు మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శాలిబండ పోలీసులు రంగంలోకి దిగి,50 సి.సి.కెమెరాలను పరిశీలించి, నిందితుడిని అరెస్టు చేయడం జరిగిందని ఛత్రినాక డివిజన్ ఏ.సి.పి. తెలిపారు. ఈ కేసును ఛేధించడంలో శాలిబండ అదనపు ఇన్స్పెక్టర్ సి. శ్రీను, డి.ఎస్.ఐ. కె. యాదయ్య, పి.సి.లు టి. పవన్రాజ్,ఎస్.ఎస్. సాయి కిరణ్,మహ్మద్ ఆయాజ్,హెచ్.జి. ఇమ్రాన్లు కీలక పాత్రను పోషించారు.

### కిమ్సన్ స్పోర్ట్స్ అకాడమీ, క్రికింగ్డమ్ సంయుక్త నిర్వహణలో

# కోచ్ డేవ్ వాట్మోర్ ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం





గచ్చిబౌలి, మేజర్ న్యూస్ : క్రిమ్సన్ స్పోర్ట్స్ అకాడమీ, క్రికింగ్డమ్ సంయుక్తంగా అంతర్జాతీయ ప్రఖ్యాతి గాంచిన కోచ్ డేవ్ వాట్మోర్ ఆధ్వర్యంలో ప్రత్యేక క్రికెట్ శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నాయి. ఫిబ్రవరి 22 , 23 తేదీల్లో జరిగే ఈ రెండు రోజుల ప్రత్యేక శిక్షణ శిబిరం యువ క్రికెటర్లకు నైపుణ్యాల ను మెరుగుపరుచుకునే అరుదైన అవకాశం కల్పించనుంది.డేవ్ వాట్మోర్, ఆస్ట్రేలియా మాజీ అంతర్జాతీయ క్రికెటర్, 1996 ఐసీసీ క్రికెట్ వరల్డ్ కప్ను శ్రీలంక జట్టుకు అందించిన ప్రఖ్యాత కోచ్. అలాగే, బంగ్లాదేశ్, పాకిస్తాన్, జింబాబ్వే జాతీయ జట్లకు కోచ్గా సేవలందించారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో కోల్కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీ జట్టును కూడా ప్రిపేర్ చేశారు. బంగ్లాదేశ్ జట్టును వారి తొలి టెస్ట్ విజయం సాధించడానికి, 2007 వరల్డ్ కప్లో సూపర్ 8 దశకు చేరుకోవడానికి దోహదపరిచారు. దశాబ్దాల అనుభవంతో, డేవ్ వాట్మోర్ సాంకేతిక పరిపూర్ణత, మ్యాచ్ అవగాహన, వ్యూహాత్మక నిర్ణయాలపై నైపుణ్యం కలిగి ఉండటం వల్ల ఈ శిక్షణ శిబిరం యువ ఆటగాళ్లకు అపూర్వ అనుభవాన్ని అందిస్తుంది.ఈ ఉచిత శిక్షణ సెషన్లు హైదరాబాద్లోని వివిధ ప్రదేశాల్లో జరుగనున్నాయిసెయింట్ మైఖేల్స్ స్కూల్, సెయింట్ ఆంద్రూస్ హై స్కూల్ (సుచిత్ర), సెయింట్ ఆంద్రూస్ స్కూల్ (కీసరా)లో శిబిరం నిర్వహించ బడుతుంది. ప్రత్యేకంగా, ఇతర పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఫిబ్రవరి 23న ప్రత్యేక శిక్షణ పొందే అవకాశం కలిగి ఉంటారు.శిక్షణా కార్యక్రమం షెడ్యూల్:ఫిబ్రవరి 22 (శనివారం) 8:00 10:00 : క్రికింగ్డమ్ విద్యార్థులకు సెయింట్ మైఖేల్స్ స్కూల్లో శిక్షణ 10:30 12:30 : ఇతర పాఠశాల విద్యార్థులకు శిక్షణ 3:00 5:00 : క్రికింగ్డమ్ విద్యార్థులకు **కీసరా క్యాంపస్లో శిక్షణ....** ఫిబ్రవరి 23 (ఆదివారం) ఉదయం 7:30 నుండి 9:30 వరకు క్రికింగ్డమ్ విద్యార్థులకు సెయింట్ ఆంద్రూస్ (సుచిత్ర) క్యాంపస్లో శిక్షణ ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:00 ఇతర పాఠశాల విద్యార్థులకు శిక్షణ....ఈ కార్యక్రమం క్రిమ్సన్ స్పోర్ట్స్ అకాడమీ యొక్క దూరదృష్టిని ప్రతిబింబిస్తుంది. సాధారణంగా పాఠశాలల క్రీడా ప్రోగ్రామ్లు పరిమిత స్థాయి బహుళ క్రీడా కోచ్లపై ఆధారపడగా, క్రిమ్సన్ స్పోర్ట్స్ అకాడమీ ప్రతి క్రీడా విభాగంలో నిపుణుల శిక్షణను అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. దీని ద్వారా యువ క్రీడాకారులు ప్రపంచ స్థాయి కోచింగ్ పొందే అవకాశం ఉంది

# విద్యుత్ శాఖలోని ఆర్టిజన్స్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

## తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విద్యుత్తు శాఖలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఆర్టిజన్స్ లను శాశ్వత ఉద్యోగులుగా మార్చి ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ చైర్మెన్ ఈశ్వర్ రావు, కన్వీనర్ ఎంఏ వజీర్ వజీర్ మాట్లాడారు. విద్యుత్ శాఖలో 20 వేల మంది వరకు పనిచేస్తున్న ఆర్టిజన్స్ లను జేఎల్ఎమ్ , సబ్ ఇంజనీర్ , జూనియర్ అసిస్టెంట్ , ఆఫీస్ సబార్డినేనెట్స్ గా కన్వర్షన్ ఇవ్వాలని కోరారు. ఇదే డిమాండ్ తో ఈ నెల 20న చేపట్టిన ఛలో విద్యుత్ సౌదా నుప్రభుత్వంపోలీసులతో నిర్బంధించి అరెస్టు చేశారని విమర్శించారు. ఆర్టిజన్స్ లను కన్వర్షన్ చేయడం వల్ల ఎలాంటి ఆర్థిక భారం ప్రభుత్వంపైపడదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గత బిఆర్ఎస్ ప్రభుత్వ తరహాలోవ్యవహరించడం సరికాదన్నారు. ఛలో విద్యుత్ సౌదలో పాల్గొన్నఉద్యోగులను ,విధుల్లోకి తీసుకోడం లేదని... ప్రభుత్వం తనవైఖరి మార్చుకోకపోతే 20 వేల మంది ఆర్టిజన్స్ విధులు బహిష్కరించి రోడ్డెక్కుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరరావు, వి.నరేందర్, సిహెచ్ ఎల్లయ్య, జి నాగరాజ్, జి అరవింద్ కుమార్, చంద్రారెడ్డి లింగం విజయ కృష్ణ. కే రఘునాథ్ రెడ్డి,ఎస్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## 'రేపటి స్వప్నం' కథల సంపుటి ఆవిష్కరణ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః జన్నాభట్ల నరసింహప్రసాద్ రచించిన కథల సంపుటి 'రేపటిస్వప్నం' పుస్తకావిష్కరణ త్యాగరాయగానసభలో జరిగింది. గోపరాజు నారాయణరావు జాగృతిపత్రిక సంపాదకులు, ఆచార్య ముదిగొండ శివప్రసాద్ సాహితీవేత్త, త్రోవగుండ వెంకట సుబ్రహ్మణ్యం,డా. అక్కిరాజు సుందర రామకృష్ణ, సాహితీకిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు అతిథులుగా హాజరయ్యారు. కిన్నెర సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## మేల్కోటి పార్కు సమగ్ర అభివృద్ధిపై సమావేశం



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : డివిజన్ లోని మెల్కొటి పార్క్ అభివృద్ధి పై కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ శుక్రవారం ఉదయం పార్కులో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో హెచ్ ఎం డి ఏ ఏ డి చక్రపాణి, మేనేజర్ నాగేంద్రబాబు, సీనియర్ ఆర్కిటెక్ట్ శ్రీవిద్య, సీనియర్ సిటిజన్స్ , వాకర్స్ తో చర్చించి చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై వారి అభిప్రాయాలు, సూచనలను తీసుకున్నారు. ముఖ్యంగా పార్క్ మెయింటెనెన్స్ , బాత్రూమ్స్, లెవలింగ్ గ్రౌండ్ మరియు సెక్యూరిటీ ఇష్యూలు హెచ్ఎండిఏ అధికారులకు తెలిపారు. వీటి ఏర్పాటుకు తక్షణమే చర్యలు చేపట్టి పార్కు అభివృద్ధికి సహకరించాలని కార్పొరేటర్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్, ప్రియ రాజ్ , సంజీవ్ రెడ్డి రమేష్, జైస్వాల్, సాయి, అజర్ పురుషోత్తం సందీప్ శేఖర్ హితేష్ జగదీష్ పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..జిహెచ్ ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గా ఎన్నికైన చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ను శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి మార్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగిళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో విద్యనభ్యసించి తెలంగాణ ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించిన బోంతు శ్రీదేవి యాదవ్ కు స్టాండింగ్ కమిటీ మెంబర్ గా ఎన్నిక కావడం ఎంతో సంతోషకరమన్నారు.

## వైద్య శిబిరాలు ..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :హైదరాబాద్ డెక్కన్ బ్రహ్మ సమాజము మహిళల కోసం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించే మహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టినది. బ్రహ్మసమాజ మందిర ఆవరణలో జనవరి 5, 2025 న పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ మంజుల ఆనగాని గారి చేతుల మీదుగా ఆయుష్ కల్ప విమెన్ హెల్త్‌కేర్ క్లినిక్ తొలి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన తరువాత, తమ తదుపరి కార్యక్రమముగా ఫిబ్రవరి 23న ఆరోగ్య సంరక్షణకు పరిమిత అవకాశాలు ఉన్న నిరాశ్రయులు, వృద్ధాశ్రమ నివాసితుల కోసం ఉచిత వైద్య సేవలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గైనకాలజిస్ట్‌ల ద్వారా వైద్య పరీక్షలు, సేవలు అందించబడతాయి. అవసరమైన రక్తపరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కాన్, మరియు అవసరమైన మందులు పూర్తిగా ఉచితంగా అందించబడతాయి. ఈ వైద్య సేవల ద్వారా అధిక సంఖ్యలో ఆసక్తిగల మరియు అర్హులైన వారు లబ్ధి పొందాలని బ్రహ్మ సమాజము కోరుకుంటోంది. హైదరాబాద్ డెక్కన్ బ్రహ్మ సమాజ్ అధ్యక్షులు చల్ల కేశవ చంద్ ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు.





టాఫా టీ షర్ట్స్ ఆవిష్కరిస్తున్న నూతన అధ్యక్ష బృందం చిత్రంలో సుధాకర్ రావు నడిపల్లి,ప్రధాన కార్యదర్శి టాఫా, చాగన్ల బల్విందర్ నాథ్ అధ్యక్షుడు – టాఫా, సందీప్ చౌధురి,సీఈఓ – ఏఎఫ్ఎఫ్ఐ (ముంబై) జి వి మణికంఠ రెడ్డి,భారత జట్టు కెప్టెన్ హైదరాబాద్, మేజర్‌న్యూస్:

# పాటల విభావరి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : వంశీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గాయకుడు దాసరి శ్రీహరిచే పాటకు పట్టాభిషేకం శీర్షికన సినీసంగీతవిభావరి త్యాగారాయగానసభలో జరిగింది. వైఎస్ రామకృష్ణ, సురేఖామూర్తి,ఇందునయనలు ఈ పాటల విభావరిలో పాల్గొని పాటలను ఆలపించారు. వంశీ అధినేత వంశీరామరాజు దాసరితో పాటు గాయనీ గాయకులను ఆత్మీయంగా సత్కరించి అభినందించారు. గానగంధర్వులు –ఘంటసాల,బాలు పాటలను సింగర్స్ ఆలపించారు.

## గొప్ప విద్వాంసుడు దోర్బల ప్రభాకర శర్మ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సంస్కృత వాంగ్మయ ప్రాచుర్యానికి జీవితాన్ని అంకితం చేసిన దోర్బల ప్రభాకర శర్మ గొప్ప విద్వాంసుడని వక్తలు కొనియాడారు. తెలంగాణ సారస్వత పరిషత్తులోని డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ప్రపంచ మాతృభాష దినోత్సవ సందర్భంగా శుక్రవారం సాయంత్రం జరిగిన సభలో ప్రభాకర శర్మకు వేదాలంకార డాక్టర్ ముదిగంటి గోపాలరెడ్డి సంస్కృత పండిత పురస్కారాన్ని ప్రదానం చేశారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభకు అధ్యక్షత వహించి ప్రభాకర శర్మకు పురస్కారం కింద 25 వేల రూపాయల నగదు, శాలువా, జ్ఞాపికను అందచేసి సత్కరించారు. దోర్బల తెలంగాణలో పండిత కుటుంబంలో జన్మించి కొవ్వూరులో సంస్కృత కళాశాలలో ఆచార్యులుగా, ప్రధానాచార్యులుగా సేవలందించి జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సముపార్జించారని శివారెడ్డి ఈ సందర్భంగా అన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న సంస్కృత అకాడమీ సంచాలకులు డాక్టర్ పెన్నా మధుసూదన్ ప్రసంగిస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయం సంస్కృత శాఖ ఆచార్యులుగా, శాఖ అధ్యక్షులుగా పలు పరిశోధనా గ్రంథాల కర్తగా ముదిగంటి గోపాల్ రెడ్డి చిరస్మరణీయులని, ఆయన పేరుతో నెలకొల్పిన పురస్కారాన్ని మరో గొప్ప పండితుడైన ప్రభాకర శర్మకు ప్రదానం చేయడం సముచితంగా ఉందని అన్నారు.

పురస్కారానికి నిధిని ఏర్పాటుచేసిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ముదిగంటి సుజాతారెడ్డి మాట్లాడుతూ గోపాల రెడ్డి సంస్కృత పండితుని గానే కాకుండా బహుభాషా వేత్తగా గోపాల్ రెడ్డి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగత ఉపన్యాసం చేశారు.



శుక్రవారం నిర్వహించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, స్టాండింగ్ కమిటీ ఎన్నికలో ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిహెచ్ఎంసి కమిషనర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్

## నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

మంచాల, మేజర్ న్యూస్,( ఫిబ్రవరి 21): ఎండాకాలం దృష్ట్యా గ్రామాల్లోని నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిడివో బాల శంకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నోముల గ్రామంలోని నర్సరీని, ప్రభుత్వ పాఠశాలను ఎంపీడీవో సందర్శించి విద్యార్థుల కోసం వండి సిద్ధం చేసిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బాల శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజనం ప్రతిరోజు ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్నాహ్న భోజనం కోసం అందించే సరుకుల్లో నాణ్యత లోపిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. నర్సరీలో ఏయే మొక్కలు పెంచుతున్నారో పరిశీలించారు.

IN THE COURT OF THE
HON'BLE II ADDL JUNIOR
CIVIL JUDGE MEDCHAL
MALKAJGIRI DISTRICT:
AT: MALKAJGIRI
O.S.No. 60 OF 2025

BETWEEN:-
Smt. Kalpana Burri and others ...PLAINTIFFS
V/s
1. The Thaisildar, Kapra Mandal
2. All Concerned ... DEFENDANTS

To,
All Concerned

The plaintiff's in the above suit filed the above suit for Declaration to Declare that they are the only legal heirs of Late Sri Burri Venkata Laxmi Narasimha Reddy and the same is pending before this Hon'ble Court and posted to 24-02-2025 for appearance. If anybody is having any objection can appear before this Hon'ble court on 24-02-2025 at 10-30 AM failing which the matter will be heard and determined exparte.

( By Order Of the Court)
P. BALA KISHORE, Advocate
Sai Sadan Apartments,Street.
No. 11, imyathnagar,
Hyderabad. - 500 029.
Cell No: 9848026945

# కలెక్టరేట్ వద్ద జర్నలిస్టుల ధర్నాను జయప్రదం చేయాలి

## టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 24న జరగనున్న కలెక్టరేట్ వద్ద ధర్నాను జర్నలిస్టులు జయప్రదం చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇండ్ల స్థలాలు. అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు పెన్షన్ స్కీమ్ చిన్న. మధ్యతరగ పత్రికలకు గుర్తింపు జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తదితర డిమాండ్లను నెరవేర్చాల న్నారు. గత దశాబ్ద కాలంగా జర్నలిస్టులు రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తులు పెడుతున్న పాలకులు పెడచెవిన బెడుతూ జర్నలిస్టుల సమస్య లను పరిష్కరించకుండా కాలం గడుపుతున్నారని విమర్శించారు. 2014 సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో అధికారం చలాయించిన బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రయత్నించకుండా దాటవేస్తూ వచ్చిందని తప్పుపట్టారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి అప్పటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను గుర్తుంచుకొని వాటిని పరిష్కరించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అధికార ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఒకలా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద జరిగే నిరసన కార్యక్రమాల్లో భాగంగా మేడ్చల్ కలెక్టరేట్ కార్యాలయం వద్ద చేపట్టనున్న భారీ ధర్నాలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కి విజ్ఞాపన పత్రం అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకుగాను మేడ్చల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి పెద్ద సంఖ్యలో కలెక్టర్ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నాను విజయవంతం చేయడానికి కృషి చేయాలని ఆయన కోరారు.

# ఆర్టీసీ సిబ్బందికి పవర్ శిక్షణ తరగతులు

హయత్ నగర్, మేజర్ న్యూస్: ఆర్టీసీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనర్ ఆదేశాల మేరకు అన్ని ఆర్టీసీ డిపోలలో సిబ్బందికి ప్రవర్శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం హయత్ నగర్ డిపో 1 లో నిర్వహించిన కార్యక్రమానికి హైదరాబాద్ రీజినల్ మేనేజర్ సుచరిత హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం అమలు అయినప్పటి నుండి సంస్థ అభివృద్ధి పథంలో కొనసాగుతుందన్నారు. అంతేకాకుండా ఉద్యోగులకు పనిభారం, ఒత్తిడి రోజు రోజుకు అధికమవుతున్న సిబ్బంది ఎంతో ఓర్పు సహనం తో విధులు నిర్వర్తిస్తున్నారని చెప్పారు. ఇందుకుగాను ఆర్టీసీలో పనిచేస్తున్న ప్రతి ఒక్క సిబ్బందికి అభినందనలు తెలిపారు. కాగా, ప్రస్తుత సమాజంలో ఆర్టీసీ బస్సులకు పోటీగా ఎన్నో ప్రైవేట్ వాహనాలు రోడ్లపై తిరుగుతున్నాయని, వాటన్నిటికీ కోటిగా ప్రయాణికుల భద్రత లక్ష్యంగా పెట్టుకొని తిధులు నిర్వహించేందుకు ఇలాంటి శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సిబ్బంది విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు ఎదుర్కొనే పద్ధతులు మరియు విధులు ముగిసిన తర్వాత ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు



అలవాట్ల గురించి డిపో మేనేజర్ జలగం విజయ్ వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ మేనేజర్లు విజయకుమారి, సత్తయ్య, మైస నరేష్, మైపాల్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఔషధ ఆవిష్కరణ - అభివృద్ధిలో ఆర్గానిక్ కెమిస్ట్రీ పాత్రపై గీతంలో చర్చాగోష్ఠి

## పాల్గొన్న ప్రముఖ వక్తలు ప్రొఫెసర్ జెరోమ్ లాకోర్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ ప్రదీప్ కుమార్, ప్రొఫెసర్ శ్రీనివాసరావు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో వైద్య పదార్థాలు: సేంద్రీయ రసాయన శాస్త్ర పాత్ర అనే అంశంపై శుక్రవారం నిర్వహించిన చర్చాగోష్ఠిలో దేశ, విదేశీ ప్రముఖ వక్తలు పాల్గొన్నారు. వారకా సైంటిఫిక్స్ సహ-సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, స్విట్జర్లాండ్ లోని జెనీవా విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ జెరోమ్ లాకోర్; డీఎస్టీ-సెర్బ్ పూర్వ కార్యదర్శి, జేసీ బోస్ నేషనల్ ఫెలో డాక్టర్ ఎస్. చంద్రశేఖర్; మోరెపెన్ ప్రొప్రైటరీ డ్రగ్ రీసెర్చ్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ప్రదీప్ కుమార్ సస్మల్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వై. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఆర్గానిక్ కెమిస్ట్రీ ఔషధ పురోగతికి పునాదిగా ఎలా పనిచేస్తుందనే దానిపై వారు లోతైన అవగాహన ను కల్పించారు. వైద్యంలో ఆర్గానిక్ కెమిస్ట్రీ ప్రాథమిక పాత్రను, కొత్త ఔషధాలను రూపొందించడంలో, సంశ్లేషణ చేయడంలో దాని ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు. ఔషధ సమ్మేళనాలలో అధిక భాగం ప్రకృతిలో సేంద్రీయం గా ఉన్నాయని, శాస్త్రవేత్తలు లక్ష్య చికిత్సా ప్రభావాలను సాధించడానికి పరమాణు నిర్మాణా లను చక్కగా ట్యూన్ చేయడానికి వీలు కల్పిస్తుందని వారు స్పష్టీకరించారు. రసాయన నిర్మాణం, జీవ కార్యకలాపాల మధ్య సంక్లిష్ట సంబంధాన్ని కూడా పరిశీలించడంతో పాటు, ఈ అవగాహన వివిధ వ్యాధులకు వినూత్న ఔషధాల అభివృద్ధిని ఎలా సాధ్యం చేస్తుందో విశదీకరించారు. ఔషధ ఆవిష్కరణలో సేంద్రీయ రసాయన శాస్త్రం అనివార్య పాత్ర ఈ చర్చాగోష్ఠి లోని ఒక ముఖ్యమైన విషయం. ఔషధ ఆవిష్కరణను నడిపించే అధునాతన సింథటిక్ పద్ధతులపై నిపుణులు వివరించారు. రెటసింథటిక్ విశ్లేషణ వంటి పద్ధతులు సేంద్రీయ రసాయన శాస్త్రవేత్తలకు జీవ లక్ష్యాలతో సమర్థవంతంగా సంకర్షణ చెందే నూతన అణువులను రూపొందించడానికి, సంశ్లేషణ చేయడానికి తోడ్పడడంతో పాటు, సంచనాత్మక ఔషధాల సృష్టికి దారితీస్తాయన్నారు. అంతే కాకుండా, సేంద్రీయ రసాయన శాస్త్రం ఔషధ శాస్త్రానికి వెన్నెముక అని, ఇది ఔషధ సంశ్లేషణ, సూత్రీకరణ, డెలివరీని ప్రభావితం చేస్తుందని వక్తలు అభిప్రాయపడ్డారు. సేంద్రీయ అణువుల సంక్లిష్టతలను, వాటి ప్రతిచర్యాత్మకతను అర్థం చేసుకోవడం ద్వారా, పరిశోధకులు బాధలను తగ్గించే, జీవిన నాణ్యతను పెంచే ప్రాణాలను రక్షించే మందులను అభివృద్ధి చేస్తూనే ఉన్నట్టు వారు తెలిపారు. వైద్య పురోగతికి మూలస్తంగా సేంద్రీయ రసాయన శాస్త్రం ప్రాముఖ్యతను ఈ చర్చాగోష్ఠి పునరుద్ఘాటించింది. ఇది ఆరోగ్య సంరక్షణలో భవిష్యత్ పురోగతులకు మార్గం సుగమం చేస్తోంది. తొలుత, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా అతిథులను స్వాగతించి, సత్కరించారు. కార్యక్రమ సమన్వయకర్తలు డాక్టర్ రాంబాబు గుండ్ల, డాక్టర్ పూర్ణచంద్రరావు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ, వక్తలకు, ఆర్థిక సౌజన్యం అందించిన స్పాన్సర్ల కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీలోని బౌరంపేట్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ దాసాంజనేయ స్వామి సహిత మల్లికార్జున స్వామి 3వ వార్షికోత్సవం జాతరకు ముఖ్య అతిథిగా పార్టీ నాయకులు శంబిపూర్ కృష్ణ హాజరై ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బెంబడి బుచ్చి రెడ్డి, మిద్దెల బాల్ రెడ్డి , విష్ణువర్ధన్ రెడ్డి , సురేందర్ రెడ్డి , ఆకుల బాబు, కమిటీ సభ్యులు, సోమరాజు, జంగం శివ పంతులు, వంశీ కామేష్, యోగి,బాబీ, భూషణ్,,సూర్య చంద్ర రావు , అశోక్, గోపాల్, డాక్టర్. ప్రేమ్ కుమార్ , లక్ష్మారెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాతృభాషను కాపాడుకోవాలి

## తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి ఎన్. బాలాచారి




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ఃమాతృభాషాదినోత్సవం రవీంద్రభారతిలో తెలంగాణసాహిత్య అకాడమీ కార్యాలయంలో జరిగింది. అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి సభకు అధ్యక్షత వహించారు. ప్రపంచీకరణ నేపథ్యంలో భాషల మనుగడ కష్టంగా ఉందని, మాతృభాషను కాపాడుకోవాలని కోరారు.అధికార భాషాసంఘం కు కమిటీని ఏర్పాటుచేయాలని, తెలంగాణసాహిత్య అకాడమీకి అధ్యక్షుణ్ణి ప్రభుత్వం వెంటనే నియమించాలని హాజరైన సాహితీవేత్తలు ప్రభుత్వాన్ని కోరారు . ప్రభుత్వపాలన,బోధన,పత్రికల్లో మాతృభాషలో సాగాలని సూచించారు. తెలంగాణలో అన్నిప్రాంతాల్లో అన్ని సామాజిక వర్గాలు మాట్లాడే భాషను గుర్తించి కాపాడుకోవాలని కోరారు. సైకాలజీ ప్రకారం కూడా మాతృభాషలో విద్యనేర్చుకోవడం ద్వారానే విద్యార్థుల మానసిక వికాసం, వ్యక్తిత్వం బలంగా రూపుదిద్దుకుంటుందని సూచించారు.గిరిజన భాషలను కాపాడుకోవాలనిసూచించారు.జానపదులే భాషా రక్షకులని వక్తలు తెలిపారు. ప్రభుత్వ,ప్రైవేటు బడుల్లో తెలుగు, ఇంగ్లీషు రెండు భాషల్లో బోధన సాగాలని సూచించారు.జిల్లా కోర్టులో జడ్జిమెంట్ తెలుగులోనే ఉండాలని కోరారు. పాశం యాదగిరి సీనియర్ జర్నలిస్టు, సైకాలజిస్టు వీరేశ్,కే.విమల ,నాళేశ్వరం శంకరం, యాకూబ్,రూప్‌కుమార్ తదితరులు ఈ సభలో పాల్గొన్నారు.

# కేవీ సాహితీ ప్రియుడు



డాక్టర్‌కేవీరమణాచారి సాహితీ ప్రియుడని,సాహితీవేత్తలను,కళాకారులను ఆదరించి వారి ఉన్నతికి దోహదపడిన మార్గదర్శకుడని, సహృదయుడని కవి,సాహితీకిరణం సంపాదకుడు పొత్తూరు సుబ్బారావు కీర్తించారు. డా.కేవీపుట్టినరోజును పురస్కరించుకుని కేవీ క్యాంపు కార్యాలయంలో జరిగిన అభినందన సభలోపొత్తూరి పాల్గొని ప్రసంగించారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను శుక్రవారం బీఆర్ఎస్ మల్కాజిగిరి నియోజక వర్గం సీనియర్ నేత, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్ మర్యాద పూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ ను ఆయన శాలువాతో ఘనంగా సన్మానించారు.
**-(మల్కాజిగిరి, మేజర్ న్యూస్)**

# పేదల ఆరోగ్య పరిరక్షణకు ఓపెన్ జిమ్‌లు దోహదపడతాయి



**- కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి**

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపపేట్ డివిజన్ పరిధి కర్మన్ ఘాట్ క్రాంతి యువజన సంఘం, దుర్గ నగర్ కాలనీ, కాంతి నగర్ కాలనీలలో ఓపెన్ జిమ్ మరియు ఐమాస్ట్ లైట్ లను ప్రారంభించిన కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి.క్రాంతి యువజన సంఘం నందు ప్రజలకు ఆహ్లాదంతో పాటు ఫిట్నెస్ అందించేందుకు జిహెచ్ఎంసి ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేసిందని వంగా మధుసూదన్ రెడ్డి అన్నారు. రూ.9 లక్షల 50 వెయ్యిలు రూపాయల అంచనా వ్యయంతో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ లను ప్రతి ఒక్కరు సద్వినియో గపరుచు కోవాలన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం, బహిరంగ ప్రదేశాల్లో పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా వీటిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్, శేఖర్ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, శ్రీధర్ గౌడ్ వేణు గౌడ్, కృష్ణ, మరియు క్రాంతి యువజన సంఘం అధ్యక్షులు వంగ వెంకట్ రెడ్డి, మరియు బాబు గౌడ్, చీర సత్యనారాయణ, చీర తిరుమల్, పాలెం శేఖర్ గౌడ్, సత్తిరెడ్డి, చేగోని శ్రీనివాస్ గౌడ్, ఎరుకల విశ్వనాథ్ గౌడ్, క్రాంతి నగర్ కాలనీ అధ్యక్షులు ఆనంద్, మరియు సత్యనారాయణ దివాకర్, శ్రీనివాస్, దుర్గ నగర్ కాలనీ అధ్యక్షులు యాదగిరిరెడ్డి జగన్నాథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రమేష్, రామకృష్ణ చారి, వెంకటేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ శ్రీచైతన్యలో ఆత్మీయ అనురాగాల కుటుంబ పండుగ




హైదరాబాద్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ శ్రీచైతన్య శాఖలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా శుక్రవారం ఫ్యామిలీ ఫెస్ట్ (కుటుంబ పండుగ) కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ నిరోష జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ నిరోష మాట్లాడుతూ సమాజ నిర్మాణానికి మూలాధారం కుటుంబం అని, విలువలతో కూడిన కుటుంబం విలువలతో నిండిన సమాజాన్ని ఏర్పరుస్తుందని, కుటుంబంలో ప్రతి ఒక్కరు ఆత్మీయ అనురాగాలతో మెలగాలని, పెద్ద వారు పిల్లలకు విలువలు, బాధ్యతలు, గౌరవ మర్యాదల గురించి తెలుపుతూ సమాజంలో పెద్దల పట్ల గౌరవంగా ఏవిధంగా మెలగాలో వివరించాలని ఈసందర్భంగా తెలిపారు. అనంతరం విద్యార్థులు వారి తాతయ్య, నానమ్మ, తల్లిదండ్రులకు పాదపూజ చేసి, మంచినీళ్లతో పాదాభిషేకం చేసి, ఆనీటిని శిరస్సుపై చల్లుకొని వారి ఆశీర్వచనములు తీసుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించటమే కాకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి సమాజంలో ఉత్తమ వ్యక్తులుగా ఏవిధంగా మెలగాలో తెలియపరుస్తూ, పెద్దల పట్ల పిల్లలకు గౌరవ మర్యాదలు అలవడే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ అనిత, సి అండ్ ఎం ఇంచార్జ్ రియాజ్, ప్రణీత్, ప్రసాద్, మౌనిక, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# 23న కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్ల 5 వ మహాసభలు

**తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ నేతలు**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 23న తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ 5వ మహాసభలను సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు నేతలు ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో యూనియన్ గౌరవ అధ్యక్షులు పల్లె రవికుమార్, రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బుర్ర చంద్రయ్యలు మాట్లాడారు. రాష్ట్రంలో దాదాపు 45 వేల మంది కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్లుగా పనిచేస్తున్నారని అన్నారు. వీరందరికీ గుర్తింపు లేక సంస్థలు శ్రమ దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. పనికి తగిన వేతనాలు ఏజెన్సీలు ఇవ్వడం లేదని ఆవేదన చెందారు. కార్మిక శాఖ సివిల్ సప్లై అధికారులు తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని రకాల గ్యాస్ ఏజెన్సీ లపై ప్రభుత్వ ఉన్నత అధికారులు విచారణ చేపట్టి కార్మికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్యాస్ డెలివరీ వర్కర్లు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, తెలంగాణ ఇన్చార్జి కెవి గౌడ్, శ్యాంసుందర్ గౌడ్, ఎండి యూనస్, తిరుపతి, కుమార్, అజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ నగర్‌లో సీసీ రోడ్లు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

**ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డికి బీఆర్ఎస్ నాయకుల వినతి**

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని మహత్మగాంధీ నగర్ లో సీసీ రోడ్లు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం వారు , ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని కలిసి సమ స్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంశీ ముదిరాజ్, ఇరుగు బాలస్వామి తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నాయకులు జానీసాగర్,ఏర్పుల మదన్ తదితరులు ఉన్నారు.



# ఆటో కార్మికుల సమస్యలపై మంత్రి పొన్నంకు వినతి

**తెలంగాణ రాష్ట్ర, ఆటో వర్కర్స్ యూనియన్**



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై, రాష్ట్ర ఐ. ఎన్.టూ. యూ. సి, జాతీయ అధ్యక్షులు డా.జి.సంజీవరెడ్డి సూచనల మేరకు, రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ నేతృత్వంలో, శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రవాణా, శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి, వినతి పత్రం అందజేసినట్లు, తెలంగాణ రాష్ట్ర ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.నరసింహారెడ్డి, గోదా మల్లేష్, జంట నగరాల ఐఎన్టియుసి ఆటో వర్కర్స్ యూనియన్, అధ్యక్షులు దయానంద్ పేర్కొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఆటో జేఏసీ తెలంగాణ ఆధ్వర్యంలో, మంత్రికి వినతులు అందజేసిన విషయాన్ని ఆయనకు గుర్తు చేసినట్లు వారు వెల్లడించారు. ఐఎన్టియుసి చొరవతో త్వరితగతిన సమస్యల పరిష్కారానికి, ఎన్నికల కోడ్ అనంతరం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి, కార్మికుల సమస్యలు పరిష్కరి స్తామని, మంత్రి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# మాతృ భాషను కాపాడుకుందాం! : జె.డి.లక్ష్మీ నారాయణ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :యునెస్కో వారు విద్యాబోధనలో కనీసం మూడు భాషలు –మాతృభాష, జాతీయ భాష, ఒక అంతర్జాతీయ భాషకు చోటుండాలని సి.బి.ఐ.మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి.లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కోటపాటి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభ లో "అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం" సందర్భంగా కవిసమ్మేళనం, తెలుగు భాషా పురస్కారాల ప్రదానోత్సవం, కళా ప్రదర్శనలు ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు పసి ప్రాయంలో మాతృభాష ద్వారా నేర్చుకోవడం మొదలు పెట్టి, తరువాత మరో భాష నేర్చుకుంటే వారి విద్యా జీవితం ఒడిదుడుకులు లేకుండా సాఫీగా సాగుతుందని తెలిపారు. ఈసందర్భంగా పురస్కార గ్రహీతలు నర్ల సురేష్, దుబ్బ భాస్కర్ రావు, ఆమంచ అంజయ్య, కుండా భాస్కర్, అయ్యల సోమయాజుల ప్రసాద్, బుక్కపట్నం రమాదేవి, మిరియాల లక్ష్మి, జాన్సీ ముడుంబై, ఆలియా భాను, ఎమ్.పద్మావతి, సుహాసిని వాజపేయ్ లను అవార్డుతో సత్కరించారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి డాక్టర్ బూర్గుల మధుసూదన్ రావు, కవయిత్రి డాక్టర్ రాధ కుసుమ, నిర్వాహకులు కె.మురళీమోహన్ రాజు, కోటపాటి మురళి, ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ కోఆర్డినేటర్ వి.వి.మహేశ్వర రావు, టి.జయకుమార్, జాస్తి పూర్ణ ప్రసాద్, కోటపాటి రమేష్, కోదాటి అరుణ కవులు, కళాకారులు పాల్గొన్నారు.



ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఓల్డ్ సి.ఐ.బి క్వార్టర్స్ నుండి ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్ వరకు జరుగుతున్న వర్షపు నీటి పైప్లైన్ పనులను జి.హెచ్.ఎం.సి. డి.ఇ చైతన్య తో బ్రైట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్ ఉద్యోగులతో కలిసి పరిశీలించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి . మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

# నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగులకు 'టైంస్కేల్' వర్తింప చేయాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు 'టైంస్కేల్' ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు వక్తలు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్బాగ్ లోని ప్రెస్ క్లబ్లో జరిగిన రాష్ట్ర సదస్సులో పలువురు వక్తలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్ మాట్లాడుతూ.. కాంట్రాక్టు ఉద్యోగులకు టైంస్కేల్ న్యాయబద్ధమైన డిమాండ్ అని ఈవిషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృాష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించే విధంగా తనవంతు కృాషి చేస్తానని అన్నారు. ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యలను సామాజిక కోణంలో ప్రభుత్వం దృాష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించుకునే విధంగా ప్రయత్నం చేసినప్పుడే సత్ఫలితాలు ఉంటాయని ఆయన సూచించారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రపంచబ్యాంకు ఆదేశాలకనుగుణంగా కాంట్రాక్టు విధానాన్ని తీసుకువచ్చారని అన్నారు. పాలకులు అనుసరిస్తున్న విధానాల వల్ల కాంట్రాక్టు ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పూర్తిగా విస్మరించిందన్నారు. విశ్వవిద్యాలయాలపై ప్రభుత్వాల పెత్తనం పెరిగిపోవడంతో విశ్వవిద్యాలయాలు నేడు దారితప్పుతున్నాయని అన్నారు. వచ్చే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 15శాతం నిధులు కేటాయించాలని, అప్పుడే విద్యావ్యవస్థ బాగుపడుతుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యకు నిధులు తగ్గించడంతో అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయని తెలిపారు. విశ్వవిద్యాలయాల్లోని కాంట్రాక్టు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించినప్పుడే విద్యావ్యవస్థ మరింత అభివృాద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, తెలంగాణ విద్యా కమీషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్, డాక్టర్ పరపరామ్, నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జేఏసీ చైర్మన్ సూర్య చందర్, అధ్యక్షుడు కట్టా వెంకటేష్, కన్వీనర్ చిర్యాల శ్రీనివాస్, ఎం. మన్మోహన్, కట్కూరి శ్రీకాంత్, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్.అరుణ్కుమార్, రమేష్ దాస్, టి.చేతన్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు లేకుండా నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను సీజ్ చేసిన విద్యాశాఖ అధికారి

● అక్రమ అడ్మిషన్లు చేపడుతున్న ప్రైవేట్- కార్పొరేట్ పాఠశాలలు విద్యాశాఖ చర్యలు తీసుకోవాలి ● యువజన,విద్యార్థి సంఘాల డిమాండ్






హైదరాబాద్, మేజర్ న్యూస్, (సిటీ ప్రతినిధి): విద్యాశాఖ గుర్తింపు, అనుమతులు లేకుండా అక్రమంగా నడుస్తూ,2025 విద్య సంవత్సరానికి ముందుగానే అడ్మిషన్లు చేపడుతున్న మల్కాజిగిరి మండలం సాయినాథ్ పురం లో గల శ్రీ చైతన్య పాఠశాలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ లు డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ ఫిర్యాదు మేరకు శ్రీ చైతన్య పాఠశాల వద్ద ధర్నా నిర్వహించగా, మల్కాజిగిరి మండల విద్యాశాకాధికారి సురేష్ అడ్మిషన్లు కార్యకలాపాలు చేపడుతున్న గదిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ లు సంయుక్తంగా మాట్లాడుతూ,ధనార్జనే ధ్యేయం గా కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ఏర్పాటు చేసి, నిబంధనలను భేకాతరు చేస్తూ అక్రమంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని ధ్వజమెత్తారు. ఒకవైపు ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేస్తున్నామని చెబుతూ, కార్పొరేట్ పాఠశాలల ఆగడాలను అరికట్టడంలో విద్యాశాఖ అధికారులు విఫలం చెందారని వారు ఆరోపించారు. ఈ శ్రీచైతన్య పాఠశాల 2025




విద్యాసంవత్సరంకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల కాకముందే ముందస్తు అడ్మిషన్లు చేపట్టి విద్యార్థుల ను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అకర్షణీయమైన పేర్లతో విద్యాశాఖ గుర్తింవు లేని సీవో, కో స్పార్క్, టెక్నో వంటి కోర్సుల ప్రవేశపెట్టి లక్షలాది రూపాయలు ఫీజుల రూపంలో వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న గుర్తింవు లేని పాఠశాలల జాబితాను విడుదల చేసి, తల్లిదండ్రులలో చైతన్యం తేవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివానంద్ , టీఎన్ఎస్ఎఫ్ మల్కాజిగిరి నేత హరి, ఏఐవైఎఫ్ సంజయ్, భరత్,శ్రీను పాల్గొన్నారు.మల్కాజిగిరి మండల విద్యాశాకాధికారి సురేష్ వివరణ: ఈ శ్రీచైతన్య పాఠశాలకు ఎటువంటి అనుమతులు లేకుండా, యాజమాన్యం యథేచ్ఛగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు తమ దృాష్టికి వచ్చిందని,ఈ పాఠశాలలో 2025 విద్య సంవత్సరానికి విద్యార్థులను తల్లిదండ్రులు చేర్చవద్దని వారు సూచించారు. ఈ పాఠశాలపై పై స్థాయి అధికారులకు నివేదికను ఇస్తామని వారు తెలిపారు.

# విద్యార్థులకు అవగాహన సదస్సు




హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ సెల్, టీఎస్ కేసి ఆధ్వర్యంలో శ్రీధర్ సిసిఈ సహకారంతో కెరీర్ గైడెన్స్ , ప్రవేశ పరీక్షలు మరియు పోటీ పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు తెలిపారు. కెరీర్ గార్డెన్ సెల్ ఇంచార్జ్ డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు ఉన్నత విద్య ఐసెట్ , లా సెట్, ఎడ్ సెట్, కామన్ పీజీ సెట్ , కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు తెలిపారు. ముఖ్య వక్తగా హారతి మాట్లాడుతూ పోటీ పరీక్షలు రైల్వే రికట్మెంట్ బోర్డు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఐబీపీఎస్ లాంటి పరీక్షలపై మరియు సిలబస్, ఏ విధంగా ఈ పోటీ పరీక్షల్లో విజయం సాధించాలో విద్యార్థులకు విపులంగా ప్రత్యేక ఉపన్యాసంలో విద్యార్థుల పరీక్షల విధానంలో ఉన్నటువంటి నివృాత్తిని కూడా డౌట్ల ద్వారా క్లారిఫికేషన్ చేశారు. వంశీకృాష్ణారెడ్డి మాట్లాడుతూ ఐసెట్ కి సంబంధించి మొబైల్ యాప్ యాక్టివేషన్ విద్యార్థులు వీడియో ఉపన్యాసాలు ఉపయోగించుకోవచ్చని తెలిపారు. శ్రీధర్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ఎలక్ట్రానిక్ మెటీరియల్ను - మొబైల్ యాప్ ద్వారా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ నరసింహ, టీఎస్ కే సి కోఆర్డినేటర్ మక్క , భౌతిక శాస్త్ర విభాగావధిపతి అవేసు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ యాదగిరి రెడ్డి, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రమాదేవి, శారదా దేవి, బాల, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అనిత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# దర్శకుడు అనిల్ రావిపూడికి 'విజయకృష్ణా సిల్వర్ క్రౌన్' అవార్డు ప్రదానం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ః శ్రుతిలయ సీల్వెల్కార్పొరేషన్ కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో దర్శకుడు అనిల్ రావుపూడి కి విజయకృష్ణా సిల్వర్క్రౌన్ అవార్డును బహుకరించారు. శృతిలయ వ్యవస్థాపక కార్యద ర్శి నవరసర గాయని ఆమని ఈ వేడుకను సమన్వయం చేసారు.ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ హాజరయ్యారు. కోలేటి దామోదర్(పోలీస్ హౌసింగ్ బోర్డు మాజీఛైర్మెన్), సినీనటుడు డా.నరేశ్ .సీల్వెల్ కార్పొరేషన్ సీఎండీ బండారు సుబ్బారావు,కళా మాసపత్రిక సంపాదకులు మహ్మద్ రఫీ అతిథులుగా పాల్గొన్నారు. విజయనిర్మల కృష్ణ-జంధ్యాల పాటలపూదోట-సీల్వెల్ సినీసుస్వరాలు 70 పాటలవిభావరి మధురంగా సాగింది,.

# ఎమ్మెల్యే 'మర్రి'కి కృతజ్ఞతలు తెలిపిన ముస్లింలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని తెలంగాణ వ్యాప్తంగా వ్యాపార సముదా యాలు రాత్ర సమయంలో కూడా తెరిచి ఉంచే విధంగా ప్రభుత్వాన్ని కోరి, ఆమోదింప చేసినందుకు మౌలాలికి చెందిన ముస్లింలు హార్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం తెలం గాణ ఉద్యమ కారుడు, మౌలాలికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత మహ్మద్ ఉస్మాన్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి పూలబొకే, శాలువా తో సన్మానించి కృాతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకు డు వంశీ ముదిరాజ్, సయీద్ మోషిన్, జైయుద్దీన్, ఎండి.ఇసాక్, ఎండి. జావేద్, మారుతి ప్రసాద్, సంతోష్ గుప్త, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# సుందరీకరణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ కామినేని చౌరస్తా వద్ద ఉన్న వైఎస్ఆర్ జంక్షన్ రింగ్ సర్కిల్ పెద్దగా ఉండడంతో నాగోల్ కు వెళ్లడానికి, డివిఎం కాలేజీ సబ్ రోడ్డుకు వెళ్లడానికి, మన్సూరాబాద్ లోకి రావడానికి ప్రధానమైన జంక్షన్ వద్ద రూ:60 లక్షలతో చేపట్టిన సుందరీకరణ పనులను గురువారం జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో ఉన్నట్లుగానే వైఎస్ఆర్ విగ్రహం ఏర్పాటు చేసిన కామినేని చౌరస్తా సర్కిల్ ను అదే పేరుతో నామకరణం చేసుకుంటూ, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో కూడా మాట్లాడి కొంచెం సర్కిల్ సైజులు తగ్గించి ఒక అద్భుతమైన ఫౌంటెన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నో నెలల క్రితం ఏర్పాటు చేసి నిర్మించుకున్న ఆక్సిజన్ పార్కును ఇప్పటివరకు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం లేదని వెంటనే జిహెచ్ఎంసి అధికారులు స్పందించి తొందరగా ఆక్సిజన్ పార్కును ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యంజల జగన్, పారంద సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో తమ ఆస్తిపన్నులు చెల్లించి మల్కాజిగిరి అభివృద్ధికి సహకరించాలి : డీసీ జి.రాజు

## ఈ నెల 22 న ఆస్తిపన్ను పరిష్కార వేదిక ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆస్తి పన్ను చెల్లింపుదారుల సకాలంలో తమ ఆస్తిపన్నులు చెల్లించి మల్కాజిగిరి అభివృద్ధికి సహకరించాలని ఉప కమిష నర్ జి.రాజు కోరారు. ఆస్తి పన్ను చెల్లింపుదారుల సౌకర్యార్థం ఈ నెల 22 వ తేదీన నిర్వహించబోయే 'ఆస్తిపన్ను పరిష్కార వేదిక'ను వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచిం చారు. మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో శనివారం 22వ తేదీ ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఆస్తిపన్ను పరిష్కార వేదిక నిర్వహిస్తామని, ఈ కార్యక్ర మంలో ఆస్తి పన్ను చెల్లింపుదారులు పాల్గొని తమ సమస్య లను పరిష్కరించుకోవచ్చునని ఆయన సూచించారు. మార్చి నెలాఖరు వరకు ప్రతి శనివారం వరకు ఆస్తిపన్ను పరిష్కార వేదిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. దీని కోసం సర్కిల్ కార్యాలయంలో స్పెషల్ కౌంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకూ ఆస్తిపన్ను బకాయిలున్న వారికి వారెంట్లు జారీ చేస్తూ చట్టప్రకారం పన్నులు వసూలు చేస్తున్నారని తెలిపారు. పెద్ద పెద్ద సంస్థలు, సినిమా హాల్స్, హెూటల్స్, ఫంక్షన్ హాల్ యజమానులు ఆస్తి పన్ను, వ్యాపార లైసెన్సు ఫీజులు సకాలంలో చెల్లించి, మల్కాజిగిరి పట్టణ అభివృద్ధికి సహకరించాలని డీసీ రాజు కోరారు.

**ఆస్తి పన్ను పరిష్కార వేదిక నిర్వహించు తేదీలు**

1 : 22.02.2025  2 : 01.03.2025  3 : 08.03.2025
4 : 15.03.2025  5 : 22.03.2025  6 : 29.03.2025

# గచ్చిబౌలిలోని నూతన ప్రాంగణంలోకి 'బార్బీక్యూ నేషన్'

## ఆహారప్రియులను అలరించనున్న అపూర్వ రుచుల సమాహారం

హైదరాబాద్, మెజర్ న్యూస్: భారత్‌లోని ప్రముఖ క్యాజువల్ డైనింగ్ రెస్టారెంట్ చైన్ బార్బీక్యూ నేషన్ గచ్చిబౌలిలోని నూతన ప్రాంగణంలోకి మారింది. ఈ ప్రాంతంలోని ఫీనిక్స్ సెంటారస్ లో తమ రెస్టారెంట్ ను ప్రారంభించింది. ఈ సందర్భంగా బార్బీక్యూ నేషన్ సీడీఓ మాన్సూర్ మెమన్ మాట్లాడుతూ ఈ ప్రదేశంలో ఈ కొత్త రెస్టారెంట్ ఆహార ప్రియులను అలరించనుందన్నారు. భారతీయ వంటకాలకు అంతర్జాతీయ సంస్కృతిని మిళితం చేస్తూ తాజా శాకాహార, మాంసాహార కబాబులు, గ్రిల్డ్ వంటకాలను ప్రత్యక్షంగా డైనింగ్ టేబుల్ వద్దే అందించనున్నామని తెలిపారు. రుచికరమైన ఆహారం.. అధునాతన ఆతిథ్యంతో విభిన్నమైన భోజన అనుభూతి కలుగుతుందని పేర్కొన్నారు.

ఈ సముదాయంలో కొత్త రూపంలో బార్బీక్యూ నేషన్‌ని పరిచయం చేయడం సంతోషంగా ఉందన్నారు. మా లక్ష్యం ఎప్పుడూ వినోదభరితమైన డైనింగ్ అనుభవాన్ని అందించడమేనన్నారు. ఈ కొత్త ప్రాంగణంలో కూడా అదే స్ఫూర్తితో అతిథులను ఆహ్వానించి, ఉత్తమ సర్వీసు, రుచికరమైన భోజనం, ఆత్మీయమైన వాతావరణాన్ని అందించనున్నామని తెలిపారు. వెజిటేరియన్ భోజన ప్రియులకు పనీర్ లబాబ్దార్, కడాయి చోళే, దాల్ మఖనీ, మిక్స్ వెజ్, చిల్లీ గార్లిక్ నూడుల్స్, వెజ్ దమ్ బిర్యాని వంటి ప్రత్యేకమైన రుచులు కలవన్నారు. లైవ్ కౌంటర్ వద్ద సికందరి మటన్ రాన్, చిల్లీ చికెన్, బటర్ గార్లిక్ ఫిష్, షీక్ మసాలా, చిల్లీ పనీర్, స్టఫ్డ్ చిల్లీ విత్ స్వీట్ చిల్లీ సాస్, పానీ పూరి, దహీ పూరి, సేవ్ పూరి, పాపడి చాట్, వివిధ రకాల పాస్తా వంటి ఎన్నో వంటకాలు ఉన్నాయని తెలిపారు. బార్బీక్యూ నేషన్ గురించి




బార్బీక్యూ నేషన్ భారతీయ ఎఫ్%డ%బీ పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన రెస్టారెంట్ చైన్‌గా పేరుగాంచింది. 'డీఐవై' (డూ-ఇట్-యువర్ సెల్ఫ్) విధానాన్ని ప్రవేశపెట్టింది. టేబుల్‌పై ప్రత్యక్షంగా గ్రిల్ చేసుకునే అవకాశాన్ని బఫే డైనింగ్‌ను భారతదేశంలో అందుబాటులోకి తీసుకువచ్చింది. 2006లో ముంబైలో స్థాపించబడినప్పటి నుంచి వినియోగదారులకు సంపూర్ణ భోజన అనుభూతిని అందించాలన్న దృష్టితో వేగంగా అభివృద్ధి చెందింది. గత 18 సంవత్సరాల్లో బార్బీక్యూ నేషన్ 85 పైగా నగరాలకు విస్తరించింది. భారతదేశంలో, విదేశాల్లో 194 అవుట్‌లెట్లను స్థాపించింది. ఈ కాలంలో లైవ్ కౌంటర్లను, విభిన్న రకాల కుల్ఫీ వేరియంట్లను తెచ్చింది. 'బార్బెక్యూ-ఇన్-ఏ-బాక్స్' అని పిలిచే ఈ ప్రత్యేకమైన డెలివరీ పోర్ట్‌ఫోలియోను పరిచయం చేసింది.

# తెలంగాణ రాష్ట్రంలో కోళ్లకు సంక్రమించే ఎలాంటి వైరస్ లేదు

## నిస్సం కోచంగా కోడి మాంసాన్ని తీసుకోవచ్చు : అడిషనల్ డైరెక్టర్ మల్లేశ్వరి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో కోళ్లకు సంక్ర మించే ఎటు వంటి వైరస్ వ్యాప్తి లేదని, ప్రజలు ఎటు వంటి ప్రలోభాలకు లోను కాకుండా కోడి మాంసం తీసుకోవచ్చని అనిమల్ హస్బెండ్రి డిపార్ట్మెంట్ అడిషనల్ డైరెక్టర్ మల్లేశ్వరి తెలిపారు. జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో కోడి మాంసం మరియు కోడిగుడ్లు తినడం వల్ల ప్రజలకు ఏమైనా ఇబ్బంది జరుగుతుందా లేదా అనే విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. గత కొంతకాలంగా ప్రచారమవుతున్న విషయాన్ని తెరదించే విధంగా ప్రజలకు వాస్తవాలు చెప్పి వారిలో ఉన్న భయాన్ని పోగొట్టాలని ధర్పల్లి ఆమెను కోరారు.తెలంగాణలో ఎలాంటి వైరస్ లేదని అధికారులు స్పష్టం చేశారు.ప్రజలు సంతోషంగా చికెన్ తినవచ్చు అని వారు తెలిపారు.మన రాష్ట్రంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ,చికెన్ షాప్స్ , హెూటల్స్ , సెల్ఫ్ ఎంప్లాయ్, పౌల్ట్రీ ఫార్మ్స్ వ్యాపారాలు చేసుకునే వారు చాలా నష్టపోయారని ప్రజలకు ఎలాంటి హానికరం లేదని నాన్ వెజ్ ప్రియులు ఎప్పటీ లాగానే చికెన్ తినొచ్చని వారు స్పష్ట చేశారు. చికెన్ ని మనము 70 డిగ్రీల వరకు ఉడికిస్తం కాబట్టి ఎలాంటి అనారోగ్యాలకు కారణం కాదని అడిషనల్ డైరెక్టర్ మల్లేశ్వరి వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఫిషరీ కమిటీ చైర్మన్ మెట్టు సాయి కుమార్.

## ఉగ్రవాదంతో దేశ భద్రతకు, శాంతికి విఘాతం - ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఉగ్రవాదం దేశ భద్రతకు, శాంతికి అసమాన ముప్పుగా ఏర్పడిందని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆందోళన వ్యక్తం చేసారు. దిల్ సుఖ్ నగర్ బాంబు పేలుళ్లు సంభవించి నేటికీ 12 ఏళ్ళు పూర్తైన సందర్భంగా దిల్ సుఖ్ నగర్ బాంబు పేలుళ్లు జరిగిన ప్రాంతంలో ఆమ్ ఆద్మీ పార్టీ బాంబు పేలుళ్లు మృతులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. పౌరులను లక్ష్యంగా చేసుకుని ఉగ్ర దాడులు చేయడం ద్వారా ప్రాథమిక మానవ హక్కులకు ఉల్లంఘన జరుగుతుందని అన్నారు. భారత దేశంలో శతాబ్దాలుగా మతాల మధ్య సామరస్యంతో శాంతియుతంగా కలిసి జీవించిన సమాజం పై ఉగ్రవాదులు దాడి చేయడం దుర్మార్గమని అన్నారు., కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థవంతమైన ఉగ్రవాద నిరోధక చర్యలు చేపట్టి




శాంతిని కాపాడాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు డా. లక్ష్య నాయుడు, మౌనిక, రాకేష్ రెడ్డి, రెహమాన్, కరుణాకర్, అజీమ్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :మాతృభాష వల్ల విజ్ఞానము వస్తుందని , భాష పట్ల పూర్వికుల సంస్కృతి సంప్రదాయాలు అవగాహనకు వస్తాయని తెలంగాణ హైయర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం అన్నారు. శుక్రవారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మెథడిస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ సెమినార్ హాల్లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇటికాల పురుషోత్తం విచ్చేసి ప్రసంగించారు. మాతృభాష తల్లితో సమానమని, పసికందుకు తల్లి పాలు ఎంత ముఖ్యమో విద్యార్థులకు మాతృభాష అంతే అవసరమని అన్నారు. ఆంగ్ల భాషను నేర్చుకోవాలి కానీ, మన మాతృభాషను నిర్లక్ష్యం చేయరాదని చెప్పారు. ప్రపంచంలో ఎన్ని భాషల ఉన్న , అందులో మాతృభాష గొప్పదని అన్నారు. జాతీయ పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి సలహాదారులు మరియు ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మాట్లాడుతూ.. భాష సంస్కృతులు ఒక సమాజపు ఆర్థిక పురోభివృద్ధిని ప్రభావితం చేయగలవని వివరించారు. ఒక జాతి సాంస్కృతికంగా పురోగతి సాధించాలంటే ప్రథమ భాషే కీలక పాత్ర అని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయన్ ముదిరాజ్ మాట్లాడుతూ... గత 40 సంవత్సరాలుగా ప్రజా సంక్షేమ అభివృద్ధి కొరకు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రభు, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ డైరెక్టర్ లైన్ ప్రేమ్చంద్ మునోట్ జైన్, డాక్టర్ రవితేజ, యాస్మిన్ కౌసర్,బత్తుల హేమంత్, కళాశాల పిఆర్ఓ శ్రీకాంత్,ఎం లింగమూర్తి తో పాటు పి సమృద్ధి, ఆర్ వైష్ణవి, ఏ సృజన తో పాటు డిపార్ట్మెంట్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సైన్స్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖ అధిపతి ప్రొఫెసర్ సాగి కమలాకర శర్మ, హైదరాబాద్ యూనివర్సిటీ సంస్కృత విభాగం అధిపతి ప్రొఫెసర్ అంబ కులకర్ణి, ద ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాంగ్వేజ్ యూనివర్సిటీ హిందీ శాఖ అధిపతి ప్రొఫెసర్ రేఖా రాణి, మౌలానా అబ్దుల్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ఉర్దూ శాఖ అధిపతి ప్రొఫెసర్ అబ్దుల్ కలాం కు లాంగ్వేజ్ ప్రొఫెషన్ ఎక్సలెన్సీ అవార్డు లు 2025 , శాలువా, మొమెంటో ,పూలదండ తోపాటు ప్రశంసా పత్రం తో సన్మానించి అభినందనలు తెలిపారు.

## భారతదేశం నుండి ఈ-కామర్స్ ఎగుమతులను వేగవంతం చేయడానికి తమ భాగస్వామ్యాన్ని విస్తరించిన అమెజాన్, డిజిఎఫ్టీ



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశం నుండి ఈ-కామర్స్ ఎగుమతులను వేగవంతం చేయడానికి అమెజాన్, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డిజిఎఫ్టీ ) తమ భాగస్వామ్యాన్ని పొడిగించినట్లు ప్రకటించాయి. ఇది నవంబర్ 2023లో సంతకం చేసిన వారి ప్రారంభ అవగాహన ఒప్పందం పై నిర్మితమై ఉంటుంది, ఇది సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థలు ఎగుమతులను పెంచడానికి ప్రభుత్వం జిల్లాలను ఎగుమతి కేంద్రాలుగా ప్రకటించిన కార్యక్రమాన్ని ఉపయోగించుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది. పునరుద్ధరించబడిన ఈ భాగస్వామ్యం భారతదేశం అంతటా ఈ-కామర్స్ ఎగుమతుల్లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు మరియు వనరులతో సన్నద్ధం చేయడంపై దృష్టి పెడుతుంది. సంతోష్ సారంగి (డీజీఎఫ్టీ అదనపు కార్యదర్శి మరియు డైరెక్టర్ జనరల్), చేతన్ కృష్ణస్వామి (వైస్ ప్రెసిడెంట్, పబ్లిక్ పాలసీ - అమెజాన్) మరియు భూపేన్ వాకంకర్ (డైరెక్టర్ గ్లోబల్ ట్రేడ్ - అమెజాన్ ఇండియా) సమక్షంలో ఈ అవగాహన ఒప్పందాన్ని పునరుద్ధరించారు. ఉత్పత్తి ఎంపికను విస్తరించడం, ఎగుమతి కార్యకలాపాలను వ్యాప్తి చేయడంపై ఎంఎస్ఎంఈ లకు మార్గదర్శకత్వం అందించడానికి ఈ సహకారం విభిన్న ఈవెంట్ ఫార్మాట్‌లను ప్రభావితం చేస్తుంది. డీజీఎఫ్టీ యొక్క స్థానిక నైపుణ్యంతో అమెజాన్ యొక్క ప్రపంచ పరిధి మరియు ఇ-కామర్స్ ఎగుమతుల్లో నైపుణ్యాన్ని కలపడం ద్వారా, ఈ కార్యక్రమం అంతర్జాతీయ మార్కెట్లలో భారతీయ విక్రేతలకు కొత్త అవకాశాలను తెరవడం లక్ష్యంగా పెట్టుకుంది, ఎగుమతులను పెంచడం మరియు స్థానిక వ్యాపారాలకు మద్దతు ఇవ్వడం అనే ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా ఇది ఉంటుంది.

# ఇంటర్మీడియేట్ పరీక్షలకు అధికారులు పకడ్బందిగా ఏర్పాట్లు చేపట్టాలి

## డి.ఆర్.ఓ. ఈ. వెంకటాచారి





సిటీబ్యూరో,మేజర్న్యూస్‌: హైదరాబాద్ జిల్లాలో మార్చి,5వ తేదినుంచి 25వ తేదివరకు నిర్వహించే ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరంల పరీక్షలను పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటచారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఇంటర్మీడియేట్ పరీక్షల నిర్వహణ సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా డి.ఆర్.ఓ. మాట్లాడు తూ జిల్లాలో ఇంటర్మీడియేట్ ప్రథమ,ద్వితీయ సంవత్సర ముల వార్షిక పరీక్షలు మార్చి,2వ తేదినుంచి 25వ తేదివరకు 244 పరీక్ష కేంద్రాల్లో నిర్వహిస్తున్నా మని,పరీక్షలు రాసేందుకు మొదటి సంవత్సరంలో 85,753మ ంది విద్యార్థులు, రెండో సంవత్సరంలో 93,465 మంది కలిపి మొత్తం 1,79,218 మంది విద్యార్థిని,విద్యార్థులు పరీక్షలకు హాజరువుతు న్నట్లు ఆయన చెప్పారు. ఈ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటలను ంచి మధ్యా హ్నం 12.00 గటలలలవరకు నిర్వహించే పరీక్షల నిర్వహణకు హైదరాబా ద్‌లో ట్రాఫిక్ దృష్ట్యా విద్యార్థులు ఉదయం 8.00 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. సంబంధిత అధికారులు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తతో అప్రమత్తంగా నిర్వహించాలని, ప్రశ్నా పత్రాల తరలింపులో పోలీసులు అత్యంత బాధ్యతగా, భద్రతను తీసుకోవాల న్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేవిధంగా ఆర్టీసి అధికాంరులు బస్సులను నడపాలని, విద్యుత్ సరఫరాకు తగిన చర్యలు తీసుకోవాలని, తాగునీరు,శానిటేషన్ వంటి సౌకర్యాలు అన్ని పరీక్ష కేంద్రాల్లో వైద్య సౌకర్యాలు కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుత ందని,ప్రశ్నా పత్రాల కవరు సీల్ తీయటం, జవాబు పత్రాలను కవరులోఉంచి సీల్ వేయడం ,సి.సి.కెమెరాల పర్యవేక్షణలో జరుగు తుందన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచనలమేరకు నిర్దేశించిన సమయానికి అన్ని కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలని ఆయన సూచించారు. చీఫ్ సూపరింటెండె ంట్‌కి తప్ప మిగతా వారికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు.పీరోళ నిర్వహణ సమయ ంలో 144 సెక్షన్ అమలులో ఉంటుం దని,ఆదిశగా తహసిల్దార్లు తగిన చర్యలు చేపట్టి,పరీక్ష కేంద్రాలవద్ద ఉన్న జిరాక్స్ సెంట ర్లను మూసివేయించాలన్నారు. విద్యార్థులు ముందుగా హాల్ టిక్కెట్లు డౌన్‌లైడ్ చేసుకోవాలని,,హాల్ టిక్కెట్టులో ఉన్న క్యూ ఆర్ కోడ్ ద్వారా కేంద్రాల లోకేషన్‌లను ముందుగా పరిశీలించుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియేట్ శాఖ అధికారి డి. ఒడ్డెన్న,ఎ.సి.పి. వై. భాస్కర్,ఆర్.ఎం. బాబూ నాయక్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జె. వెంకటి,పోస్టల్ అధికారి శ్రీనివాసరావుతోపాటు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బర్కత్‌పుర శ్రీచైతన్యలో ఘనంగా “ఫ్యామిలీ బ్లూమ్స్” కార్యక్రమం





హైదరాబాద్, మేజర్‌న్యూస్: బర్కత్‌పురలోని శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో శుక్రవారం “ఫ్యామిలీ బ్లూమ్స్” వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థినీ, విద్యార్థులు, వారి తలిదండ్రులు ఎంతో ఉత్సాహంగా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. మానవుడు సమాజంలో భాగమై ఉంటూ ఉన్నత స్థాయిలో గౌరవింపబడుతూ సంఘ శ్రేయస్సుకు పాలుపడటమేగాక కుటుంబంలోని తన కుటుంబీకులం దరినీ అభిమానంతో గౌరవిస్తూ వారి అభ్యున్నతికి పాటుప డుతుండాలని అలాంటి వారిని సముచిత రీతిన గౌరవించడానికే ఈ “ఫ్యామిలీ బ్లూమ్స్” కార్యక్రమాన్ని శ్రీచైతన్య విద్యా సంస్థలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తూ వస్తున్నాయని ఇందులో పేరెంట్స్ కూడా భాగస్వాములు కావడం కలిగిస్తున్నదని ప్రిన్సిపాల్ ధనలక్ష్మి చెప్పారు. పలువురు అధ్యాపకుల సమక్షంలో కన్నుల పండువగా ఈకార్యక్రమం విజయవంతం కావాలని శ్రీచైతన్య విద్యా సంస్థల డైరెక్టర్లు సీమ, నాగేంద్రలు ఎజిఎం నూర్ మహ్మద్ అలీ తమ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో డీన్ శ్రీనివాస్, సి/ఎం ఇన్‌చార్జ్ గాయత్రి, కోఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకుడు ఎస్‌వి కృష్ణ ప్రసాద్‌కి పరామర్శ



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్.బి నగర్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ నేత ఎస్వీ.కృష్ణ ప్రసాద్ ని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఇటీవల ఆయన గుడ్ నైట్ సంబంధించిన చికిత్సలో భాగంగా స్టంట్ వేయగా, కార్పొరేటర్ పైన ఇంటికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## అంబేద్కర్ వర్శిటీ హాస్పిటల్,హెల్త్ కేర్ మెనేజ్‌మెంట్ ఎంట్రన్స్ వాయిదా

హైదరాబాద్, మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి: డా. బి. ఆర్. అంబే ద్కర్ సార్వత్రిక విశ్వవిద్యా లయం ఎం.బి.ఏ (హాస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్మెంట్) ఎంట్రన్స్ టెస్ట్ ను మార్చ్ 9, కి వాయిదా వేసినట్లు విద్యార్థి సేవల విభాగ డైరెక్టర్ డా.వై. వెంకటే శ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 2 వ తేది (ఆదివారం) జరగాల్సిన పరీక్షను సాంకేతిక కారణాలతో మార్చ్ నెల 9వ తేదీకి వాయిదా వేసినట్లు తెలిపారు. ఎంట్రన్స్ టెస్ట్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి మార్చ్ 4 వరకు అవకాశం ఇచ్చినట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం విశ్వవిద్యాలయ పోర్టల్లు www.braouonline.in లేదా వెబ్ సైట్ www.braou.ac.in సంప్రదించొచ్చని సూచించారు.

## జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా

# జగదీశ్వర్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక



మాదాపూర్,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల అనంతరం గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికవడం చాలా సంతోషంగా ఉందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. తనపై నమ్మకంతో సీఎం రేవంత్ రెడ్డి ,మంత్రులు పొన్నం ప్రభాకర్,దుద్దిల శ్రీధర్ బాబు,మేయర్.గద్వాల్ విజయలక్ష్మి లకు జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ సీఎం,మం త్రులు నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ అభివృాఎద్ధికి పక్క ప్రణాళికతో ముందుకు సాగుతామని అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృాఎద్ధికి కృాఎషి చేస్తానని,తమ దృా ఎష్టికి వచ్చిన ప్రతి మౌళికవసతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కాలనీ,బస్తీల అభివృాఎద్ధి పనులు ముమ్మరంగా చేపట్టేలా చూస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.

# జలమండలి ఎండీని కలిసిన ఎమ్మెల్యే



కాప్రా,మేజర్ న్యూస్..నియోజక వర్గంలోని డ్రైనేజీ,వాటర్ వర్క్స్ సమస్యలను పరిష్కారించాలని కోరుతూ శుక్రవారం జలమండలి ప్రధాన కార్యాలయంలో మేనేజింగడ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని డ్రైనేజీ వ్యవస్థ,వాటర్ వర్క్స్ వంటీ సమస్యలను పరిష్కరించేందుకు నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్,పన్నాల దేవేందర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్,గంధం నాగేశ్వర్ రావు,బైరీ నవీన్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవుని ఆశీస్సులతో ప్రజలంతా

# సుఖ శాంతులతో ఉండాలి

### బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వినాయక హిల్స్ కాలనీ జాట్ సమాజ్ ట్రస్ట్ అండ్ జాట్ కమ్యూనిటీ వారి ఆధ్వర్యంలో నిర్మించిన పరమేశ్వర్ మహాదేవ్ ఆలయ ప్రార ంభోత్సవ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మహదేవుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాట్ కమ్యూనిటీ అధ్యక్షులు దూద్రం బాబ్లా సభ్యులు గౌతమ్ సేటు, బిజెపి బిఎన్‌రెడ్డినగర్ ఉపాధ్యక్షులు విష్ణువర్దన్‌రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా సెక్రటరీ పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎం. కోదండరాం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఆర్ఎంపీ డాక్టర్లు



కూకట్ పల్లి మేజర్ న్యూస్: ఎమ్మెల్సీ ఎం. కోదండరాం దిష్టిబొమ్మను తగలబెట ్టడంను ఖండిస్తూ ధన్వంతరి అనుభవ వైద్యుల సంఘం జగద్గిరిగుట్ట, సికింద్రాబాద్ తరవున తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొంటూ సంఘ అధ్యక్షుడు వంగరి విష్ణు నేతృాఎత్వంలో జగదిరిగుట్ట పట్టణంలో శుక్రవారం పాలాభిషేకం చేయడం జరిగింది. జూడాలు ఇలాంటి దుందుడుకు చర్యలను మానుకోవాలని, మా పరిధిలో మేము ప్రాథమిక వైద్యం పేద ప్రజలకు అందిస్తూ జీవనోపాధి పొందుతున్నాం. మా వ్యవస్థకు మద్దతు తెలువుతున్న నాయకుల దిష్టిబొమ్మను తగలబెట్టడం **హేయమైన చర్య....** మేము కూడా మీ తోటి వారిమని గుర్తించాలని విజ్ఞప్తి చేస్తూ సంఘ అధ్యక్షుడు వంగరి విష్ణు అభ్యర్థించారు. సంఘ ప్రధాన కార్యదర్శి కొమ్ము రాము, సంఘ కోశాధికారి ఉప్పల రవికుమార్, సంఘ కన్వీనర్ హరికృాఎష్ణ, కో కన్వీనర్ నరేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు శోభన్ బాబు, మెడికల్ అడ్వైజర్ ఆంజనేయ చారి, అడ్వైజర్ నిరంజన్ రెడ్డి, ఉపాధ్యక్షులు: నరహరి, సుప్పాల ఆంజనేయులు, జమాల్, సిద్దిరాములు, శ్రీనివాస్, వేణు, ఆత్మరామ్, అంజన్ గౌడ్, కళ్యాణ్, రాజు,రాంపప్రాద్, దేవేందర్ తదితరుల వైద్య మిత్రులు పాల్గొన్నారు.

# విలువైన కానుక..నెల్లుట్ల రమాదేవి 'అశ్రువర్ణం' కవిత్వం!




ముషీరాబాద్ /రవీంద్ర భారతి, మేజర్న్యూస్ః నెల్లుట్ల రమాదేవి రచన 'అశ్రువర్ణం' కవిత్వం .దీనిలో 50 కవితలున్నాయి.ఇన్ని ప్రాణాలు బలి ఇవ్వాల్సి వస్తే ఓ దేవుడా ...ఈ భూమినంతా అపవిత్రం చెయ్యి(పేజీ27) పాలస్తీనాలో యుద్ధం సృష్టించే దారుణాన్ని అక్షరీకరించిన తీరు ఆర్ద్రంగా ఉంది. నా దేశ జెండా మధ్యలో ఎప్పటికీ అశోకచక్రమే! నాజాతి లక్ష్యం శోకమే లేని సరికొత్త లోకమే!! (పేజీ65)-దేశం గూర్చిగొప్ప గా రాసిన కవిత.యుద్ధం మాకు కొత్తకాదు.మీ దాడి విధానమే కొత్త.ఓటమి తాత్కాలికమే కొత్త ఆయుధాల్ని కనక్కోనివ్వండి...జాగ్రత్త మేం కనకపోతే మీరెక్క డ?(పే 100).పసికూనలపై జరు గుతున్న అత్యాచారాలపై కవయిత్రి ఆవేదన, ఆగ్రహం ప్రకటించారు.ఎలా ఎదురి ంచాలో సందేశమిచ్చారు. అవి అలంకారాలైతే ఫరవా లేదు.ఆయుధాలైతేనే ప్రమా దం... పొగసూరిన మనస్సుల్లో కొర్రాసులు ఎగదోస్తే మంట ఎప్పటికి ఆరేను?(పే 137)..మతాలు మనిషుల మధ్య ఎలా చిచ్చుపెడ్తా యో కవయిత్రి వివరించిన తీరు ,ఆవేదన ,మనసు ను కదిలించేస్తుంది.ఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్ ఘనపూర్ కవయిత్రి స్వస్థలం.ఆంధ్రాబ్యాంక్ మేనేజ ర్గా పనిచేసారు. కవిత్వం,కార్టూన్లు, కథలు,కాలమ్ రచనలు మొత్తం 8పుస్తకాలు ప్రచురింపబడ్డాయి. 14కుపైగా ప్రతిష్టాత్మక పురస్కారా లను పొందారు ఈ కవయిత్రి. విశ్వవ్యాప్తంగా మానవాళి శాంతి ,సౌభాగ్యాలతో, కులమతాలకు అతీతంగా మనిషిగా ,స్త్రీపురుష వివక్ష లేని సమాజంలో స్వేచ్ఛ,ప్రేమ వర్ధిల్లా లని కాంక్షిస్తూ నెల్లుట్ల రమాదేవి రాసి న అశ్రువర్ణం కవిత్వం కవితా ప్రియు లకు గొప్ప కానుక అని చెప్పకతప్పదు!

# కై ఇండియా నుంచి కాన్ ఫేస్ రేజర్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: వ్యక్తిగత వస్త్రధారణ ఉత్పత్తులలో సంస్థ కై ఇండియా కాన్ రేజర్ ను మహిళల కోసం అందుబాటులోకి తీసుకువచ్చినట్టు చెప్పారు. మృాఎదువైన, మచ్చలేని మరియు ప్రకాశవంతమైన ముఖ చర్మాన్ని సాధించడానికి నొప్పిలేకుండా అప్రయత్నంగా పరిష్కారాన్ని అందించే ఒక విప్లవాత్మక సాధనం గా కై ఇండియా కెన్ రేజర్ నిలుస్తుంది అన్నారు. అసాధారణమైన అందాల సాధనాలను రూపొందించడంలో 116 సంవత్సరాల నైపుణ్యాన్ని కలిగి ఉన్న జపాన్ ప్రఖ్యాత కై బ్రాండ్ యొక్క భారతీయ అనుబంధ సంస్థగా, కై ఇండియా వ్యక్తిగత వస్త్రధారణ ప్రమాణాలను పెంచుతూనే ఉందన్నారు.
కెన్ ఫేస్ రేజర్ వాడుకలో సౌలభ్యం కోసం రూపొందించబడిందనీ, చర్మం అంతటా అప్రయత్నంగా మెరుస్తూ, మృాఎదువుగా, ప్రకాశవంతంగా మరియు అవాంఛిత జుట్టు నుండి విముక్తి కలిగిస్తుందని చెప్పారు.



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ రా ష్ట్ర గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హైదరాబాద్ జిల్లా కో-ఆర్డినేటర ,తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల /కళాశాల ప్రిన్సిపల్ వి. జయంతి ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 23వ తేదిన నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,ఆదివారం ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటలవరకు పరీక్షను నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో టిజిఎస్డబ్ల్యుర్ఎస్/జెసి బాలికల పాఠశాల,కళాశాల ఫలక్నుమా,బాలుర పాఠశాల,కళాశాల షేక్పేట్,బాల,బాలికల పాఠశాల,కళాశాల,మహీంద్రహిల్స్, టిఎస్ఆర్జెసి బోరబండ బాలుర కళాశాల,బాలికల కళాశాల,మొత్తం కల్పి 5 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈనెల 23వ తేదిన ఉదయం 9.30 గంటలకు వరకు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాలని,అభ్యర్థులు పాస్ పోటో,పరీక్ష ప్యాడ్,బ్లూ ,బ్లాక్ పెన్,ఆధార్ కార్డు తప్పకుండా తీసుకుని రావాలని, ఇతర వివరాలకై తమ కార్యాలయంను సంప్రదించాలని ఆమె కోరారు.

## తెలంగాణ వ్యాప్తంగా అమెరికన్ ఫుట్బాల్, ఫ్లాగ్ ఫుట్బాల్ అకాడమీలు

- త్వరలోనే జిల్లాల్లోనూ సంఘాల ఏర్పాటు
- త్వరలో గచ్చిబౌలిలో అంతర్జాతీయ మ్యాచ్ నిర్వహిస్తాం: అధ్యక్షుడు చాగన్ల. బల్వీందర్నాథ్

హైదరాబాద్, మేజర్న్యూస్: అమెరికన్ ఫుట్బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ అయిన తెలంగాణ అమెరికన్ ఫుట్బాల్ అసోసియేషన్ (టాఫా) 2025-28 మధ్య కాలానికి అధ్యక్షుడిగా చాగన్ల బల్వీందర్ నాథ్ను నియమించింది. తెలంగాణ రాష్ట్రంలో అమెరికన్ ఫుట్బాల్ , ఫ్లాగ్ ఫుట్బాల్లను ప్రోత్సహించి, అభివృద్ధి చేయాలన్న టాఫా లక్ష్యంలో ఇదో కీలకమైన ముందడుగు. క్షేత్రస్థాయి చర్యలపై దృష్టిపెట్టి, రాష్ట్రంలో మంచి క్రీడా సంస్కృతిని రూపొందించేందుకు ఇది ఉపయోగపడుతుంది. శుక్రవారం.చాగన్ల బల్వీందర్ నాథ్, అధ్యక్షుడు - టాఫా, సుధాకర్ రావు నడిపల్లి, ప్రధాన కార్యదర్శి - టాఫా, జి వి మనికంట రెడ్డి, భారత జట్టు కెప్టెన్, సందీప్ చౌధురి సీఈఓ - ఏఎఫ్ఎఫ్ఐ (ముంబై) విలేకరుల సమావేశంలో మాట్లాడారు.తన నియామకం గురించి బల్వీందర్ నాథ్ స్పందిస్తూ, టాఫా నాయకత్వాన్ని నాకు అప్పగించినందుకు ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. తెలంగాణలో అమెరికన్ ఫుట్ బాల్, ఫ్లాగ్ ఫుట్ బాల్ అభివృద్ధికి వీలైనంతగా కృాఎషిచేయడం ఎంతో ఉద్వేగంగా ఉంది. తెలంగాణలో ఇప్పటివరకు జిల్లాల్లో రిజిస్ట్రేషన్లు కాలేదు. ఇప్పుడు జిల్లాల్లోనూ సంఘాలు ఏర్పాటుచేసి, జిల్లాల్లో శిబిరాలు నిర్వహిస్తాం. ఉత్సాహవంతులైన యువతను రాష్ట్రస్థాయికి తీసుకొచ్చి, సాంకేతికంగా శిక్షణ ఇచ్చి, జిల్లాల్లో అమెరికన్ ఫుట్బాల్ను పరిచయం చేస్తాం. స్కూళ్లు, కాలేజీలలో యువత దీనికి బాగా ఆకర్షితులవుతారు. తక్కువ కాలంలోనే తెలంగాణలో అమెరికన్ ఫుట్బాల్ బాగా ప్రాచుర్యం పొందుతుంది. తెలంగాణ జట్టు జాతీయస్థాయిలో బాగా ప్రతిభ చూపేందుకు కృటషిచేస్తాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా క్రీడలకు, అందులోనూ ఫుట్బాల్కు బాగా ప్రోత్సాహం ఇస్తున్నారు. అమెరికన్ ఫుట్బాల్ను ఆయన దృష్టికి తీసుకెళ్తే తప్పకుండా దీనికి తగిన మద్దతు దొరుకుతుంది. త్వరలో గచ్చిబౌలిలో అంతర్జాతీయ స్థాయి టోర్నమెంటు నిర్వహించాలన్న ఆలోచనలో ఉన్నాం అని ఆయన తెలిపారు.

# మహా కుంభ మేళాలో పుణ్య స్నానాలు ఆచరించిన ప్రముఖ సంఘ సేవకురాలు సి.ఆర్.స్వరూపారాణి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రయాగ్రాజ్లో కొనసాగుతున్న మహా కుంభ మేళాను పురస్కరించుకుని విజయనగర్కాలనీకి చెందిన ప్రముఖ సంఘ సేవకురాలు సి.ఆర్.స్వరూపారాణి మహా కుంభ మేళా యాత్రకు బయలుదేరి,అయోధ్య దేవాలయం, సరయూనది, ప్రయాగ్రాజ్లోని త్రివేణి సంగమంలో మహా కుంభా మేళా పవిత్ర స్నానం చేశారు. ఈ సందర్భంగా సి.ఆర్.స్వరూపారాణి ప్రత్యేకంగా అయోధ్యలోని శ్రీరాముడి మందిరంను మనసారా దర్శించుకుని,భక్తితన్మయత్వంలో మునిగిపోయారు.

# యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్కు రీబ్రండ్

సోమాజిగూడ /మేజర్ న్యూస్ : యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ గా గతంలో మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ రీ బ్రాండ్ చేయబడిందని యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రశాంత్ త్రిపాఠి వెల్లడించారు. కార్పొరేట్ రెగ్యులేటరీ ఆమోదాల తర్వాత దాని కార్పొరేట్ పేరులో యాక్సిస్ని చేర్చినట్లు ప్రకటించారు. అదనంగా, కంపెనీ యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్సా రీబ్రండ్ చేయబడిందని, దాని బ్రాండ్ పరిణామంలో కీలక మైలురాయిని సూచిస్తుందన్నారు. ఫైనాన్షియల్ సర్వీసెస్ సెక్టార్లో రెండు విశ్వసనీయ పేర్లను ఏకీకృాఎతం చేయడం వల్ల మెట్రోలు, టైర్ 1 నగరాలకు మించి వ్యూహాత్మక విస్తరణ ద్వారా కంపెనీ తన దీర్ఘకాలిక వృాఎద్ధి ఆకాంక్షలను సాధించడానికి అధికారం ఇస్తుందన్నారు. యాక్సిస్ ఐకానిక్ 'ఏ' బుర్గుండి షేడ్ని చేర్చడం ద్వారా రిఫష్ చేయబడిన బ్రాండ్ గుర్తింపు కొత్త లోగోలో ప్రతిబింబిస్తుందని, కొత్త కార్పొరేట్ పేరు లోగోతో సహా రిఫష్ చేయబడిన బ్రాండ్ గుర్తింపు, కీలకమైన వాటాదారులతో కూడిన సమగ్ర మార్కెటింగ్ పరిశోధన ఫలితం అన్నారు.

# గుర్తుతెలియని మృాతదేహం లభ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: పెద్ద అంబర్పేట్ పాత రిజిస్ట్రేషన్ ఆఫీస్ కు దగ్గరలో ఓ గుర్తు తెలియని మృాఎతదేహం కనిపించినట్లు పోలీసులు తెలిపారు. మృాఎతి చెందిన వ్యక్తి వయసు సుమారు 50 సంవత్సరాలు ఉంటుందన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థిని అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇంటికని వెళ్లిన విద్యార్థిని అదృాఎశ్యమైన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగుల పరిధిలోని జైపూర్ కాలనీలో నివసిస్తున్న నాగబాబు కూతురు మీనాక్షి శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో ఫస్ట్ ఇయర్ చదువుతోంది. ఈ నెల 16వ తేదీన మీనాక్షి కాలేజీ నుండి ఇంటికి వచ్చి వారి కుటుంబం నడువుతున్నారు దాని గురించి స్టాల్ వద్దకు వచ్చింది. ఆమెకు కడుపునొప్పి అని చెప్పడంతో ఇంటికి వెళ్ళమని వారు చెప్పారు. కొంత సమయానికి కూతురికి ఫోన్ చేయగా లిఫ్ట్ చేయకపోవడం ఇంటికి వెళ్లి చూశారు. ఇంట్లో కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికిన ఆచూకీ లభించలేదు. నాగోల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# పి 3 ప్రో 5 జి, రియల్ మీ పి ఎక్స్ 5 జి లను పరిచయం చేసిన రియల్ మీ

హైదరాబాద్, మేజర్న్యూస్: రియల్ మీ పి 3 ప్రో 5 జి విభాగం లో మొదటి స్నేప్ డ్రాగన్ 7 ఎస్ జెన్ 3 చిప్సెట్ మిడ్ రేంజ్ స్మార్ట్ఫోన్ విభాగంలో పునర్నిర్వచించింది. అది ఎక్కడా చూడని పనితీరు ని, మెరుగైన ఆధునికమైన చీకటిలో కూడా మెరిసే డిజైన్ని కలిగి ఉంది. రియల్ మీ పి 3 ప్రో 5 జి నెబులా గ్లో, గెలాక్సీ పర్పుల్, సేటర్న్ బ్రౌన్ అనే మూడు ఆకర్షణీయమైన రంగులలో అందుబాటులో ఉంటుంది. దీనికి 8+128, 8 + 256, 12+256 స్టోరేజ్ ఎంపికలు ఉన్నాయి. 21,999 రూపాయల నుంచి మొదలవుతాయి. రియల్ మీ పి 3 ప్రో 5 జి విభాగంలో అగ్ర 6000 టైటాన్ బ్యాటరీతో 80 అల్ట్రా ఫాస్ట్ ఛార్జింగ్ ని కలిగి ఉంటుంది. అది ఎక్కడా చూడని పనితీరుని అందిస్తుంది. రియల్ మీ పి 3 ఎక్స్ 5 జి విభాగం లో మొదటి స్టెల్లార్ ఐస్ ఫీల్డ్ డిజైన్ని ప్రీమియం టెక్స్చర్ ఉన్న బ్యాక్ని కలిగి ఉంటుంది. అది మన్నికతో ఐ పి 69 రేటింగ్, విభాగంలో మెరుగైన ఓర్పుతో రోజంతా చక్కని పనితీరుని అందిస్తుంది. రియల్ మీ పి 3 ఎక్స్ 5 జి మిడ్నైట్ బ్లూ, లూనార్ సిల్వర్, స్టెల్లార్ పింక్ అనే మూడు ఆకర్షణీయమైన రంగులలో అందుబాటులో ఉంటుంది. అది 6 + 128, 8 +128 స్టోరేజ్ ఎంపికలలో 12,999 రూపాయల నుంచి అందుబాటులో ఉంటుంది.రియల్ మీ పి 3 ప్రో 5 జి, రియల్ మీ పి 3 ఎక్స్ 5 జి యొక్క మొదటి అమ్మకం ఈ నెల 25 నుంచి 28 వరకు అందుబాటులో ఉంటుంది.స్మార్ట్ఫోన్ ఫ్లిప్కార్ట్ డాట్ ఇన్, రియల్ మీ డాట్ కాం, ఇతర దగ్గరలో ఉన్న స్టోర్స్లో అందుబాటులో ఉంటుంది.